తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రచ్చం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
7 జనవరి 2025
సంపుటి : 203
సంచిక : 202
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## భారత్‌లో ప్రవేశించిన హెచ్‌ఎంపీవీ వైరస్

- రెండు కేసులు నమోదు...
- బెంగళూరులో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్
- ధృవీకరించిన అధికారులు
- భయాందోళనలో ప్రజలు

న్యూఢిల్లీ,తరంగాలు
కరోనా వైరస్‌కు పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో హ్యూమన్ మెటాప్న్యూ మో వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. వైరస్ రోగులతో అక్కడి ఆసుపత్రులు, శ్మశానవాటికలు కిక్కిరిసిపోతున్నట్లు -మిగతా 3 లో



## తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

### లాయర్‌ను అడ్డుకోవడంపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్,
ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టాన్ని గౌరవించే సాధారణ పౌరుడి ఏసీబీ కార్యాలయానికి వచ్చా. కానీ రాజ్యాంగ బద్ధంగా తనకు దక్కిన హక్కులను కాలరాసేలా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తున్నదని -మిగతా 3 లో



## బీఆర్ఎస్ శకం ముగిసింది

-వచ్చే ఎన్నికల నాటికి కనుమరుగు
-పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం

ఆదిలాబాద్,
తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీనే ఉండదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. -మిగతా 3 లో

## మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా

- అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తా
- అభివృద్ధి కోసం ముందుకు వెళ్లడమే ధ్యేయం
- ఓల్డ్ సిటీ కాదు..ఒరిజనల్ సిటీ అన్న రేవంత్
- రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్‌కు ప్రారంభోత్సవం




హైదరాబాద్,తరంగాలు
ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా.. -మిగతా 3 లో



## ప్రధాని మోడీతో సత్యనాదెళ్ల భేటీ

### కృత్రిమ మేథ విస్తరించడంలో కలసి పనిచేస్తాం


న్యూఢిల్లీ,
కృత్రిమ మేధను విస్తరించడంలో భారత్‌తో కలిసి పనిచేస్తామని మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల పేర్కొన్నారు. భారత్‌ను ఏఐ-ఫస్ట్‌గా రూపొందించడం కోసం పనిచేయడం ఎంతో -మిగతా 3 లో



## ఈపీఎఫ్‌ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి

- ఆదాయ పరిమితిని రూ.10 లక్షలు పెంచాలి
- నిర్మలా సీతారమన్‌కు ట్రేడ్ యూనియన్ల వినతి

న్యూఢిల్లీ,తరంగాలు
ఈపీఎఫ్‌ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేశాయి. సత్వరమే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాయి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 -మిగతా 3 లో



## ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

- తొమ్మిదిమంది భద్రతా బలగాల హతం
- మరో ఆరుగురి పరిస్థితి విషమం
- బీజాపూర్ ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు

రాయపూర్,తరంగాలు
ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన -మిగతా 3 లో

## రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు

- సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం
- వరంగల్‌లో ఎలక్ట్రిక్ల బస్సులకు మంత్రుల ప్రారంభం
- ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్న మంత్రి పొంగులేటి






వరంగల్,తరంగాలు
రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు కట్టిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తాం అని అన్నారు. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర ప్రక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం అని అన్నారు. ఇకపోతే ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా -మిగతా 3 లో

# కారులో ఇద్దరు సజీవదహనం

-ప్రేమజంటగా గుర్తించిన పోలీసులు
-దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడి



హైదరాబాద్,తరంగాలు

హైదరాబాద్ నగర శివారు ప్రాంతం ఘట్‌కేసర్‌లో దారుణం జరిగింది. ప్రయాణిస్తున్న కారులో ప్రమాదవశాత్తూ ఇద్దరు సజీవ దహనం అయ్యారు. కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇద్దరు వ్యక్తులు చిక్కుకుపోయారు. బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో సజీవ దహనం అయ్యారు. కారు నుంచి మంటలు రావడంతో స్థానికులు భారీగా గుమిగూడారు. కారులోని వ్యక్తుల ఆర్తనాదాలు విని కాపాడే ప్రయత్నం చేశారు. అయితే పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో వాహనం వద్దకు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో కారులోని ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అయితే కారులో ఇద్దరు సజీవదహనం కేసు అనూహ్య మలుపు తిరిగింది. తొలుత ఘన్‌పూర్ సర్వీసు రోడ్డులో వెళ్తున్న కారులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతోనే ఇద్దరు మృతి చెందారని పోలీసులు భావించారు. కానీ, వీరిద్దరూ ప్రేమ జంట అని, ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. సోమవారం సాయంత్రం జరిగిన ఈఘటనలో మృతులను శ్రీరామ్, లిఖితగా గుర్తించారు. కారులోపలే ఉండి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు తెలుస్తోంది. ఇరుకుటుంబాల పెద్దలు పెళ్లికి అంగీకరించలేదనే ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకునే ముందు వాళ్లు వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పినట్లు సమాచారం. ఘటనాస్థలిలో 3 పేజీల లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీరామ్ స్వస్థలం యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం జమ్ములపేట కాగా, యువతి మేడ్చల్ జిల్లాకి చెందినవారిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

# టూరిస్టు వెహికల్ ముందు ఖడ్గమృగం

పడిపోయిన తల్లీకూతురు



న్యూఢిల్లీ,తరంగాలు

పార్క్‌లో సఫారీకి వెళ్లిన కొందరు టూరిస్ట్‌లకు భయంకరమైన అనుభవం ఎదురైంది. టూరిస్ట్ వెహికల్ నుంచి ప్రమాదవశాత్తూ తల్లీ కూతురు కిందపడిపోయారు. ఈ ఘటనలో వారిద్దరూ తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. అస్సాం రాష్ట్రంలోని కాజీరంగ్ నేషనల్ పార్క్‌లో ఎన్నో అడవి జంతువులుంటాయి. అందులో ముఖ్యంగా ఒక కొమ్ము కలిగిన ఖడ్గమృగాలు చాలా ప్రత్యేకం. దేశంలోకెల్లా ఈ ఖడ్గమృగాలు కాజీరంగ్ పార్క్ లో తప్ప మరెక్కడా లేవు. చాలా అరుదుగా కనిపించే ఈ ఖడ్గమృగాలను చూసేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. అలా సఫారీకి వెళ్లిన తల్లీ కూతురికి ఊహించని అనుభవం ఎదురైంది. పర్యాటకులతో మూడు జీపులు ఒంటి కొమ్ము ఖడ్గమృగాలు ఉన్న చోటుకు రైడ్‌కు వెళ్లాయి. ఈ క్రమంలో రెండు వెహికల్స్ రైట్ తీసుకుంటుండగా.. ఓ జీపులోని తల్లీ కూతురు ఒక్కసారిగా రోడ్డుపైకి ఎగిరి పడ్డారు. ఖడ్గమృగం ముందు పడిపోయారు. ఇంతలో వారికి సమీపంలో ఉన్న మరో రినో మూడో జీపువైపుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ తల్లీ కూతురు తృటిలో తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

రాష్ట్రంలో ఓటరల్ సంఖ్య 3,35,27,925

# వివరాలు వెల్లడించిన తెలంగాణ ఎన్నికల సంఘం

హైదరాబాద్,తరంగాలు




పంచాయతీల ఎన్నికలకు షెడ్యూల్ రాకముందే అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. సవరించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. ఈ నివేదికలో తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,35,27,925 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 1,66,41,489 మంది, మహిళా ఓటర్లు 1,68,67,735 మంది, థర్డ్ జండర్ ఓటర్లు 2,829 మంది ఉన్నట్లు తెలిపారు. అలాగే యువ ఓటర్లు (వయస్సు 18-19 సంవత్సరాలు) 5,45,026 మంది, సీనియర్ ఓటర్లు (వయస్సు 85, అంతకంటే ఎక్కువ) 2,22,091 మంది, ఓవర్సీస్ ఓటర్లు 3,591 మంది, ఖచిఆ ఓటర్లు 5,26,993 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. 18 నుంచి 19 సంవత్సరాల వయసున్న ఓటర్లు - 5,45,026, 85 సంవత్సరాలు దాటిన సీనియర్ ఓటర్లు - 2,22,091, ఎన్ఆర్ఐ ఓటర్లు - 3,591, ప్రత్యేక ప్రతిభావంతులు ఓటర్లు - 5,26,993 మంది ఉన్నారు. శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది, అత్యల్పంగా భద్రాచలంలో 1,54,134 ఓటర్లు ఉన్నారు.

# చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం

కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమీ
ప్రధాని మోడీకి సిఎం రేవంత్ వినత



హైదరాబాద్,తరంగాలు

కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి టెర్మినల్‌ను ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్నా సిఎం రేవంత్.. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాని అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి, మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరం కూడా ఉందన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందన్నారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. 1 ట్రిలియన్ ఎకానమి కాంట్రిబ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని ప్రధాన మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాగా.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. అలాగే జనవరి 7 నుంచి సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

# హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువ

ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు రాక



హైదరాబాద్,తరంగాలు

హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. హైదరాబాద్ నగరంలో చెరువులు, పార్కులు ఆక్రమించి భవనాలు నిర్మించారంటూ ఎక్కువ శాతం ఫిర్యాదులు అందాయి. బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఇవాళ ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు అందాయి. వివిధ జిల్లాల నుంచీ పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో వాటిని స్వీకరించేందుకు అధికారులు నిరాకరించారు. తమ పరిధిలోకి ఆ ప్రాంతాలు రావంటూ వారిని పంపించేశారు. స్వీకరించిన 83 ఫిర్యాదులపై మూడు వారాల్లో చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు.మరోవైపు సంక్రాంతి నుంచి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సంక్రాంతికి పోలీస్ స్టేషన్లు ప్రారంభం అయితే ఇకపై అక్కడ్నుంచే కార్యకలాపాలు నిర్వహించున్నారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు వంటి ఆక్రమణలపై ఫిర్యాదు చేయాలని భావిస్తే నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తి ఏర్పాట్లు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

# ఈ నెల 9న విచారణకు హాజరుకావాలి

కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు




హైదరాబాద్,తరంగాలు

ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గచ్చిబౌలి ఓరియన్ విల్లాకు వెళ్లిన ఏసీబీ అధికారులు.. ఈ మేరకు కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలంటూ ఏసీబీ అధికారులు ఇప్పటికే ఒకసారి కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. విచారణ నిమిత్తం ఇవాళ ఉదయం కేటీఆర్.. ఏసీబీ ప్రధాన కార్యాలయానికి వచ్చారు. అక్కడ తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనతో పాటు న్యాయవాది వస్తే నష్టమేంటని ప్రశ్నించారు. దీంతో రోడ్డుపైనే తన స్పందనను రాతపూర్వకంగా ఏసీబీ అధికారులకు అందజేశారు. హైకోర్టు తీర్పు తర్వాత చట్టప్రకారం ముందుకెళ్లాలని అందులో పేర్కొన్నారు. విచారణకు హాజరుకాకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులిచ్చారు. ఈ సారి న్యాయవాది సమక్షంలో ప్రశ్నిస్తారా? లేదా అనేది చర్చనీయాంశంగా మారింది.

# త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం

-ప్రధాని మోదీ



హైదరాబాద్, తరంగాలు

భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# భారత్‌లో ప్రవేశించిన హెచ్‌ఎంపీవీ వైరస్

(మొదటి తరువాయి)

అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా హెచ్‌ఎమ్‌పీవీ వైరస్ ఇతర దేశాలకు కూడా వ్యాపిస్తోంది. తాజాగా భారత్‌లో రెండు రెండు కేసులు వెలుగుచూశాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ధృవీకరించింది. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, నివారణ చర్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. హ్యూమన్ మెటాన్యూమోవైరస్‌ను(హెచ్‌ఎంపీవీ) మొదట 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి.

**లక్షణాలు ఏంటి?**

హెచ్‌ఎంపీవీ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.

ఎలా సోకుతుంది?

దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. వైరస్‌తో కలుషితమైన వస్తువులను తాకి, అవే చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకినా వైరస్ సోకుతుంది. ఎక్కువ ముప్పు ఎవరికి? పిల్లలు, వయోధికులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్‌ఎంపీవీ ముప్పు అధికం.

హెచ్‌ఎంపీవీ ఎలా నివారించాలి?

తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని ముట్టుకోవద్దు. అనారోగ్య లక్షణాలతో ఉన్న వారికి కొంచెం దూరంగా మసులుకోవాలి. తరచూ ముట్టుకునే వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.

**లక్షణాలు ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. తరచూ కనీసం 20 సెకన్ల పాటు సబ్బు, నీటితో శుభ్రం చేసుకోవాలి. వ్యక్తిగత వస్తువులు ఇతరులు వినియోగించడానికి ఇవ్వొద్దు. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం అవడం మంచిది.

**హెచ్‌ఎంపీవీకి వ్యాక్సిన్ ఉందా?**

హెచ్‌ఎంపీవీ నివారణకు వ్యాక్సిన్ లేదు. వ్యాధి లక్షణాలను తగ్గించేందుకు, మరిన్ని సమస్యలు తలెత్తకుండా నివారణగా మాత్రమే వైద్య చికిత్సను అందిస్తున్నారు.

# మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

(మొదటి తరువాయి)

అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం ఎవరితోనైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు. మనకు మనమే సాటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. 'హైదరాబాద్ నగర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం, పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరాను.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. 'మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఓల్డ్ సిటి అభివృద్ధికి అక్బరుద్దీన్ అడిగిన పనులన్నింటికీ డబ్బులు మంజూరు చేసే బాధ్యత నాది. ఓల్డ్ సిటీలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం శంషాబాద్‌కు మెట్రో రైలును గచ్చిబౌలి నుంచి తీసుకువెళ్లాలని ప్రతిపాదించింది.. కానీ మేము ఓల్డ్ సిటీ నుంచి మెట్రో శంషాబాద్‌కు తీసుకెళ్తున్నాం.' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

## ప్రధాని మోడీతో సత్యనాదెళ్ల భేటీ

(మొదటి తరువాయి)

సంతోషంగా ఉందన్నారు. ప్రతి భారతీయుడు వీటి ప్రయోజనాలను పొందేందుకు వీలుగా తమ సేవలను విస్తరిస్తామన్నారు. ప్రధాని మోదీతో భేటీ అనంతరం ఈ మేరకు ట్వీట్ చేశారు. సత్య నాదెళ్లతో భేటీ కావడంపై ప్రధాని మోదీ స్పందించారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏఐ తదితర అంశాలపై తాము చర్చించామన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడుల ప్రణాళిక గురించి తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీతో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ అయ్యారు. ఈ భేటీ గురించి ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా షేర్ చేసుకున్నారు. భారత్- అమెరికా మధ్య సహకారం ఉన్నత శిఖరాలకు చేరిందన్నారు. 'సాంకేతికత, రక్షణ, అంతరిక్షం, బయోటెక్నాలజీ, కృతిమమేధ రంగాలు సహా.. భారత్- అమెరికాల మధ్య అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నత శిఖరాలకు చేరుకుంది. ఇరుదేశాల ప్రయోజనాలతో పాటు ప్రపంచ అభివృద్ధి కోసం భారత్- అమెరికాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. అంతకుముందు, ఐఐటీ-దిల్లీలో ప్రసంగించిన జేక్ సలీవాన్.. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకు భారత్- అమెరికా మధ్య సహకారం కీలకమని వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌తో అణు ఒప్పందం కుదిరిందని.. రెండు దశాబ్దాలు గడుస్తున్నా అది ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం ఈ ఒప్పందాన్ని పూర్థి స్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు అమెరికా యోచిస్తోందని తెలిపారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

(మొదటి తరువాయి)

సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం జవాన్లు కుత్రు అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. వారిని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఐఈడీ పేల్చివేశారు. గతకొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య తరచూ కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్థరాత్రి ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా..ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గరి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు..

# రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు

(మొదటి తరువాయి)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గరు మంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 'పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం అని అన్నారు. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం అన్నారు. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిపొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం.

## తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

(మొదటి తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో భారత రాజ్యాంగం నడుస్తుందా లేదా రేవంత్ రాజ్యాంగం నడుస్తుందా అని ప్రశ్నించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఏసీపీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. అయితే లీగల్ టీమ్‌తో రావడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు కేటీఆర్‌ను రోడ్డుపైనే అడ్డుకున్నారు. సుమారు 45 నిమిషాలపాటు అక్కడే ఉంచారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా లాయర్‌ను నాతో రావద్దని చెబుతున్నారు. నా లాయర్‌ను వెంటపెట్టుకుని విచారణకు వచ్చే అధికారం ఉందని అనుకుంటున్నా. భారత రాజ్యాంగం నడుస్తుందని అనుకుంటున్నా. కానీ తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగమే నడుస్తుందని వాళ్లు అంటున్నారు. గతంలో తమ పార్టీ నాయకుడు పట్నం నరేందర్ రెడ్డిని విచారణ పేరుతో పిలిచి అసత్యాలతో కూడిన ఒక స్టేట్‌మెంట్‌ను మీడియాకి ఇచ్చారు. అదేవిధంగా ఇప్పుడు కూడా చేసే అవకాశం ఉంది. పోలీసులు నమ్మను. రాజమౌళి కంటే బాగా పోలీసులు స్క్రిప్టులు రాస్తున్నారు. హైకోర్టులో తీర్పు రిజర్వ్ చేశాక నన్ను విచారణకు పిలవాల్సిన అవసరం లేదు. అయినా ఇవాళ ఏసీబీ ఆఫీస్‌కు రమ్మన్నారు. నన్ను అడుగుతున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉంది. గతంలో ఒక మంత్రిగా ప్రభుత్వంలో నేను నిర్ణయం తీసుకున్నా. నావద్ద సమాచారం ఉందని అపోహ పడుతున్నారు. అపోహ పడుతున్న సమాచారం అంతా ప్రభుత్వం వద్దే ఉంది. నా వాదన ఇప్పటికే కోర్టులో చెప్పా. కోర్టు తీర్పు రిజర్వు చేసింది. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతో ఏసీబీ ఆఫీసుకు వచ్చానని అన్నారు. అయినా తన వెంట న్యాయవాదులు ఉంటే ఈ ప్రభుత్వానికి సమస్య ఏంటో చెప్పాలి. లేదా ఒక పౌరుడిగా తనకు న్యాయవాదుల సహకారం తీసుకునే హక్కు లేదనే విషయాన్ని రాతపూర్వకంగా రాసి ఇవ్వాలి. ప్రస్తుతం విచారణ పేరుతో నన్ను ఇక్కడికి పిలిచి? నా ఇంటి పైన దాడులు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ దాడుల్లో రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏదైనా చట్ట వ్యతిరేకమైన వస్తువులను ఉంచే కుట్ర కూడా జరుగుతుంది. ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా ప్రభుత్వ వ్యతిరేక పోరాటం ఆపేది లేదు. రేవంత్ రెడ్డి నిన్న రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా కోత విధించి చేసిన ద్రోహం నుంచి ప్రజల దృష్టి మరలించేందుకే ఈ కుట్ర. ప్రజాక్షేత్రంలో రేవంత్‌ను వదిలే ప్రసక్తే లేదు. ఎన్ని రకాల అటెన్షన్ డైవర్షన్లు చేసిన కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టేది లేదు. నాకు ఏసీబీ ఇచ్చిన నోటీసులకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చేందుకు వచ్చాను . అయితే కనీసం లోపలికి వెళ్లేందుకు కూడా పోలీసులు అడ్డుకుంటున్నారు. కాగా, లాయర్‌తో విచారణకు హాజరు కావడానికి పోలీసులు అనుమతించకపోవడంతో అక్కడి నుంచి కేటీఆర్ వెనుతిరిగారు. తన స్పందనను రోడ్డుపైనే ఏసీబీ అధికారులకు అందించారు.

## బీఆర్ఎస్ శకం ముగిసింది

(మొదటి తరువాయి)

బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారన్నారు. తండ్రీకొడుకులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని పేర్కొన్నారు. దొరికిపోయిన దొంగ కేటీఆర్ అని.. ఆయన జైలుకు పోక తప్పదని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో దోపిడీకి అసలు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వారికి శిక్ష తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో పెద్ద క్రైమ్ చేశారని.. కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని పూడ్చేపనిలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో దారుణంగా మాట్లాడుతున్నారు. ఒక్క కుర్చీ కోసం ముగ్గురు కొట్లాడుతున్నారు. అధ్యక్ష పదవి కోసం ఆ ముగ్గురు పోటీ పడుతున్నారు. హరీశ్ రావు వేరే పార్టీ చూసుకోవాల్సిందే. ఈ-కారు రేస్‌లో కేటీఆర్ అడ్డంగా దొరికారు. పనికి రాని కేసు అంటూనే కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు. ప్రపంచంలోనే అత్యంత ప్రజా ధనం దుర్వినియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం. వాళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదు. ఫాంహౌస్‌కు పరిమితం అయినా కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా అవసరమా.. బీజేపీ మతం పేరిట ఓట్లు అడుగుతుంది. కులం, మతం పేరిట ఓట్లు అడగడం వల్ల రాబోయే తరాలు ఇబ్బంది పడతారు.' అని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఈపీఎఫ్‌ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి

(మొదటి తరువాయి)

లక్షలు చేయాలని కేంద్రాన్ని ట్రేడ్ యూనియన్లు కోరాయి. 2025-26 బడ్జెట్‌లో సూపర్ రిచ్‌పై ట్యాక్సులు వేయాలన్నాయి. ఈ మేరకు సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిగిన బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు.. పలు డిమాండ్లను కేంద్రం ముందుంచారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరాయి. సమావేశం అనంతరం యూనియన్ ప్రతినిధులు ఇదే విషయమై మీడియాతో మాట్లాడారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ఆపాలని కేంద్రాన్ని కోరినట్లు టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్పీ తివారీ అన్నారు. ఈసారి బ్జడెట్‌లో సూపర్ రిచ్‌పై 2 శాతం అదనంగా ట్యాక్స్ వేసి.. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఆ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు సైతం సామాజిక భద్రత కల్పించాలని, వారికీ కనీస వేతనాలు కల్పించాలన్నారు. ఈపీఎస్ - 95 పెన్షన్ కింద ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస పెన్షన్ రూ.1000 నుంచి రూ.5 వేలకు పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (నార్త్ జోన్) పవన్ కుమార్ కోరారు. దాన్ని వీడిఏకు అనుసంధానం చేయాలని కోరారు. రూ.10 లక్షలకు వరకు ఆదాయపు పన్నును మినహాయించడంతో పాటు పెన్షన్ మొత్తంపై పూర్తిగా ఆదాయపు పన్ను తొలగించాలని కోరారు. ఏడో వేతన కమిషన్ ఏర్పాటు చేసి పదేళ్లు (2014లో) దాటిపోయిందని, 8వ వేతన కమిషన్‌ను సత్వరమే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి స్వదేశ్ దేవ్ రాయ్ పేర్కొన్నారు. 1980ల్లో కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగుల సంఖ్య 21 లక్షలుగా ఉండగా.. 2023-24 నాటికి అది 8 లక్షలకు చేరడంపై ఆందోళన వ్యక్తంచేశారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# సంపాదకీయం

## డాలర్ ఎందుకు బలపడుతోంది?

డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ పడిపోతోందన్న కథనాలు ఇటీవల వార్తాపత్రికల్లో ఎక్కువగా వస్తున్నాయి. ఒక నెల రోజుల క్రితం, నవంబర్ 27 నాటికి డాలర్ విలువ రూ.84.559గా ఉండేది. డిసెంబర్ 29 కల్లా అది రూ.85.5కి పెరిగింది. రూపాయి మారకపు విలువ పడిపోకుండా అరికట్టడానికి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండి యా తన విదేశీ మారకపు నిల్వల నుండి డాలర్లను అదనంగా మార్కెట్లోకి విడుదల చేసింది. నవంబర్ 22 నాటికి 657.89 డాలర్ల విదేశీ మారకపు నిల్వలు ఉంటే అది డిసెంబర్ 20 నాటికి 644.39 డాలర్లకి తగ్గింది. అయినా, రూపాయి విలువ తగ్గిపోవడం ఆగలేదు. రిజర్వు బ్యాంకు గనుక తన డాలరు నిల్వలను అదనంగా మార్కెట్లోకి విడు దల చేయకపోయి వుంటే రూపాయి విలువ ఇంకా తగ్గిపోయి వుండేది.

మన దేశ ఆర్థిక వ్యవస్థ మీద ప్రభుత్వ నియంత్రణ కొనసాగిన కాలంలో రూపాయి-డాలర్ మారకపు విలువ స్థిరంగా ఉండేది. ప్రభుత్వం రూపాయి విలువను తగ్గించినప్పుడు మాత్రమే ఆ మారకపు రేటులో మార్పు జరిగేది. ఆ విధంగా స్థిరంగా మారకపు రేటును కొనసాగించగలడానికి కారణం ప్రభుత్వ నియంత్రణలో విదేశీ మార కపు నిల్వలు ఉండేవి. ఆ విధమైన నియంత్రణ లేకుండా పోయిన తర్వాత (నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన తర్వాత) రూపాయి విలువ దిగజారిపోవడం అనేది మొదలై కొనసాగుతూనే వుంది. 1991లో డాలర్ విలువ రూ.22.74గా ఉండేది. 2014లో మోడీ అధికారం చేపట్టేనాటికి అది రూ.62.33 అయింది. ఇప్పుడు అది రూ.85.5 దాటిపోయింది.

అమెరికాలోకన్నా భారతదేశంలో ద్రవ్యోల్బణం రేటు ఎక్కువగా ఉన్నందువలన జరుగుతున్న పరిణామం కాదిది. అక్కడికన్నా ఇక్కడ ద్రవ్యోల్బణం కొంత ఎక్కువ ఉన్నమాట వాస్తవమే కాని, రూపాయి విలువ పతనానికి అది ప్రాథమిక కారణం కాదు. నిజానికి రూపాయి మారకపు రేటు పడిపోవడం వలన మన దేశంలో ద్రవ్యోల్బణం రేటు అమెరికాలో కన్నా ఎక్కువగా ఉంది. ముడిచమురు తదితర దిగుమతుల ధరలు రూపాయి విలువ పడిపోతున్న కారణంగా పెరిగిపోతున్నాయి. దాని ఫలితంగా అనేక సరుకుల ధరలు పెరుగుతున్నాయి. అది అధిక ద్రవ్యోల్బణానికి దారితీస్తోంది. రూపాయి విలువ పడిపోవడానికి ప్రాథమిక కారణం ఏదైనప్పటికీ, దాని ఫలితంగా ద్రవ్యోల్బణం పెర గడం గనుక మొదలైతే, అది తిరిగి రూపాయి విలువను మరింత తగ్గించడానికి దారి తీస్తుంది. స్పెక్యులేటర్లు రూ పాయి విలువ పడిపోతుందన్న అంచనాతో డాలర్లను ఎక్కువగా కొనుగోలు చేస్తారు గనుక అది రూపాయి విలువను దెబ్బతీస్తుంది. ఇలా రూపాయి మారకపు విలువ పడిపోవడం, ద్రవ్యోల్బణం పెరిగిపోవడం అనే విషవలయం నడుస్తూ వుంటుంది. ఇఈ విధంగా డాలర్‌తో పోల్చితే తమ దేశ కరెన్సీ విలువ పడిపోవడం అనే ధోరణి కేవలం మన రూపాయికే పరిమితం అయిలేదు. మూడో ప్రపంచ దేశాలన్నింటిలోనూ కనిపించే ధోరణి ఇది. అందుకే రూపాయి మారకపు రేటు పడిపోకుండా ఒక స్థిరమైన స్థాయి దగ్గర నిలబెట్టేలా ప్రభుత్వ నియంత్రణ ఉండాలని, అందుకోసం విదేశీ మారకపు నిల్వల మీద, పెట్టుబడుల రాకపోకల మీద ప్రభుత్వ నియంత్రణ ఉంటేనే ఇది సాధ్యపడుతుందని చెప్తున్నాం. ఈ విధంగా చేయడం ప్రభుత్వ నియంత్రణ ఉన్న కాలంలో, అంటే%ౌ%నయా ఉదారవాద విధానాలను ప్రవేశపెట్టక పూర్వం సాధ్యపడింది.

రూపాయి మారకపు రేటు పడిపోవడం అనేది ఒక్కోసారి వేగంగాను, ఒక్కోసారి కాస్త నెమ్మదిగాను జరు గుతూ వుంటుంది. ఇలా గతకొద్ది వారాలలో రూపాయి విలువ హఠాత్తుగా పడిపోవడం అనేది ఎందుకు జరుగు తోంది? మన దేశపు ద్రవ్యోల్బణ రేటు అమెరికాలో కన్నా ఎక్కువగా ఉండడమే కారణమని, మన విదేశీ లోటు (ఎగు మతుల విలువ కన్నా దిగుమతుల విలువ పెరిగిపోవడం) పెరిగిపోవడమే కారణమని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. కాని ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల కరెన్సీలతో పోల్చితే డాలర్ విలువ ఎందుకు బలపడుతోంది అన్న అంశం మీద ఎవరూ దృష్టి పెట్టడం లేదు. నిజానికి ఇప్పుడు డాలర్ విలువ ఉన్నంత బలంగా గత దశాబ్ద కాలంలో ఎప్పుడూ లేదు. డాలర్ బలాన్ని సూచించే బ్లూంబెర్గ్ డాలర్ స్పాట్ ఇండెక్స్ ఈ ఏడాది ఏకంగా 7 శాతం పెరిగింది. 2015 తర్వాత డాలర్ విలువ అత్యధికంగా పెరిగింది ఈ సంవత్సరంలోనే.

మామూలుగా చూస్తే ఇలా డాలర్ బలపడడం అనేది అంతుపట్టని వ్యవహారంలా కనిపిస్తుంది. ఎందుకంటే ట్రంప్ తాను అధికారం చేపట్టగానే దిగుమతుల మీద ఏ విధంగా సుంకాలను పెంచబోతున్నాడో ఇప్పటికే ప్రకటిం చాడు. ఇంకోపక్క ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్, డబ్ల్యుటివో వంటి వివిధ అంతర్జాతీయ సంస్థలు స్వేచ్ఛా వ్యాపారం గొప్పదనాన్ని శ్లాఘిస్తూ సుంకాలను పెంచడం వంటి చర్యలు ఏ విధంగా తిరోగమన స్వభావాన్ని సూచిస్తాయో చెప్తూ తమ ప్రవచనాలను కొనసాగిస్తున్నాయి. స్వేచ్ఛా మార్కెట్ వ్యవస్థలో అన్నింటినీ మార్కెట్టే నిర్ణయిస్తుంది అన్నప్పుడు, దాన్ని నియంత్రించే చర్యలను ట్రంప్ చేపట్టబోతున్నప్పుడు అమెరికా ఆర్థిక వ్యవస్థ పట్ల రానున్న కాలంలో మార్కెట్ ప్రతి కూలంగా స్పందించే అవకాశం ఎక్కువగా ఉండాలి కదా? అప్పుడు ఆ దేశం నుండి పెట్టుబడులు బయటకు తరలిపోయే అవకాశాలు ఎక్కువగా పెరగాలి. అప్పుడు డాలర్ విలువ తగ్గాలి. కాని దానికి పూర్తి విరుద్ధంగా డాలర్ విలువ పెరగడాన్ని మనం చూస్తున్నాం. అంతే కాక డాలర్ విలువ పెరగడానికి ఒక కారణం దిగుమతుల మీద అధిక సుంకాలను విధించే విధానాన్ని ప్రకటించడమే అని కూడా విశ్లేషణలు వస్తున్నాయి. ఈ వ్యవహారం చూస్తే అంతు బట్టనట్టు కనిపిస్తోంది. దీనిని ఏ విధంగా అర్థం చేసుకోవాలి?

స్వేచ్ఛా మార్కెట్ విశిష్టత గురించి నిత్యం వినపడే ప్రవచనాలన్నీ కేవలం మూడో ప్రపంచ దేశాల రాజకీయ నాయకుల తలల్లోకి ఎక్కించడానికేనని, అమాయక చక్రవర్తులను బుట్టలో వేయడానికేనని, నిజానికి మార్కెట్ శక్తులు ఈ ప్రవచనాలను పెద్దగా పట్టించుకోవు అని గ్రహిస్తే అసలు విషయం మనకు బోధపడుతుంది. అమెరికా తన దేశంలోకి వచ్చే దిగుమతుల మీద అధిక సుంకాలను విధిస్తే ఆ విధంగా దిగుమతయ్యే విదేశీ సరుకుల రేట్లు పెరుగు తాయి. అప్పుడు దేశీయంగా ఉత్పత్తి అయ్యే సరుకులకు డిమాండ్ పెరుగుతుంది. అది అదనపు ఉపాధి కల్పనకు దారి తీస్తుంది. దేశీయంగానే ఉత్పత్తి చేయగల సరుకులను విదేశాల నుండి దిగుమతి కాకుండా అధిక సుంకాల ద్వారా నిరోధించడం వలన అమెరికాలో ఉపాధి పెరుగుతుంది. ఇందువలన ఇతర దేశాలు నష్టపోతాయి. పైగా అమెరికా విదేశీ వ్యాపారలోటు కూడా తగ్గుతుంది. ఆ విధంగా అమెరికా తన దేశంలో ఉపాధి అవకాశాలను, ఉత్పత్తిని, వ్యాపార లోటు పరిస్థితిని- అన్నింటినీ పెంచుకోగలుగుతుంది. అంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది. ఈ అంచనా మదుపరుల్లో డాలరుమీద విశ్వాసాన్ని మరింత పెంచుతుంది. దాంతో డాలర్ విలువ మరింత పెరుగు తుంది.

## లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో ముఖ్యం !



లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో కీలకంగా మారాయి. సుమారు 141 కోట్ల జనాభా గల భారతదేశం వంటి అతిపెద్ద దేశంలో లౌకికరాజ్యం సక్రమంగా నిలపడాలంటే పండుగలకు అధిక ప్రాధాన్యం ఇవ్వటం తప్పదు. స్వాతంత్ర్యం రాకమునపు కూడా భారతదేశాన్ని పాలించిన అనేక రాజులు, ఏకచక్రాధిపతులు కూడా పండుగలకు కొన్ని ఆంక్షలతో కూడిన అనుమతులు ఇచ్చేవారు. అప్పుడు లౌకికరాజ్యం లేదుకనుక నడిపోయింది. కానీ నేటి స్వాతంత్ర్య అనంతరం భారత్ అతిపెద్ద లౌకికరాజ్యంగా అవతరించింది. ఇందులో అనేక మతాలు, అనేక సంస్కృతులు మిళితమై ఉన్నాయి. అందుకనే ఏ పార్టీ పాలనలో ఉన్నా వారివారి మతాలకు సంబంధించిన పండగులకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ఎందుకంటే ఎక్కడైనా వారివారి మతాలకు సంబంధించిన పండుగలకు వారు స్వేచ్ఛగా నిర్వహించుకోలేరో అక్కడ లౌకిక రాజ్యం నిలపటానికే ఆస్కారమే లేదు. దీనిని గుర్తెరిన పాలకులు స్వాతంత్ర్యం అనంతరం ఎంతో జాగ్రత్తగా పండుగలకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ముఖ్యంగా భారత్ వంటి అతిపెద్ద దేశంంలో ప్రజలు కూడా కలిసిమెలిసి ఉంటున్నారంటే దానికి కూడా పండుగలే మరోకారణంగా చెప్పవచ్చు. హిందువులు, ముస్లిం, క్రైస్తవులు, బౌద్ధులు నిర్వహించుకునే వారివారి పండుగలే ఇతర మతస్తులు శుభాకాంక్షలు తెలపడటం, కలిసిమెలసి జరుపుకోవటం వల్ల ఇంత కాలంగా లౌకికరాజ్యంగా భారత్ నిలబడుతూ వస్తుంది. ఇందులో ఒక్క మతానికి సంబంధించిన పండుగలకు ప్రాధాన్యం ఇవ్వకున్నా, నిర్లక్ష్యం చేసినా అది లౌకికరాజ్యానికి బీటలు వారే పరిస్థితులు తీసుకొస్తుంది. ప్రపంచంలోని కొన్ని కొన్ని మతాలకు సంబంధించిన పండుగలకు కొన్ని ఆంక్షలు విధించారు. అప్పుడు ఆ దేశంలో ప్రజాస్వామ్యం నడుస్తున్నందన భావన మెల్లిగా సన్నగిల్లుతుంది. లౌకికరాజ్యంగా చెప్పబడదు. ముఖ్యంగా ముస్లిం పాలిత దేశాల్లో ఈవిధమైన ఆంక్షలు విధించడం వల్ల అక్కడ ప్రజాస్వామ్యానికి తీవ్ర భంగం వాటిల్లుతోంది. ఇక యూరపస లాంటి దేశంలోనూ అన్ని మతాలకు సంబంధించిన పండుగలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ వస్తున్నారు. అందుకనే రాజకీయ పార్టీలు కూడా ఇంతటి ప్రాధాన్యతమున్న పండగలను అవకాశంగా చేసుకొని వారి ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. ముఖ్యంగా మనదేశంలో కొన్ని పండుగలకు విగ్రహాలు కొనుగోలు చేసి ఇవ్వటం, ఇతర మతస్తులు నిర్వహించే పండుగలు దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం వంటివి కూడా చేస్తూ వస్తున్నారు. అయితే వారి ఉద్దేశం ఏదైనా పండుగలకు ప్రాధాన్యత ఇవ్వటం వల్ల ఇంత పెద్ద భారతదేశంలో ఐక్యతకు దారితీస్తుందనేది ఘంటాపథం చెప్పవచ్చు. పండుగలు మన పూర్వీకుల నుంచి ఆనవాయితీ వస్తున్నాయి, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని చెబుతున్నామనే తప్ప మన లాంటి అతి పెద్ద దేశంలో లౌకికరాజ్యం నిలపడటానికి అనేక కీలకం. అందుకే ఇంత పెద్దదేశంలో అన్ని మతాలవారు స్వేచ్ఛగా, హాయిగా జీవించగలుగుతున్నారు. ఎప్పుడైతే వారి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని అక్కడ పాలకులపై వ్యతిరేకత ఏర్పడి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలతో అట్టుడికి ప్రజాస్వామ్యానికి పెద్ద ఆటంకంగా మారుతుంది. ఇది పాలకులు గుర్తుపెట్టుకున్నంత వరకు లౌకికరాజ్యం సాఫీగా సాగుతుంది. ఇకవేళ ఎక్కడైనా ఆంక్షలు వంటివి విధించడం, ఏ ఇతర పండగలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వంటికి జరిగితే మాత్రం మెల్లిమెల్లిగా

## 'ఆదివాసుల సమస్య అడవికే పరిమితమా?

కష్టాలు వేరు అణిచివేత వేరు. కష్టాలు అందరికీ వుంటాయి. గౌతమ్ ఆదానీకీ, నరేంద్ర మోదీకీ కూడా కష్టాలు వుంటాయి. ప్రపంచంలో అందరికన్నా ఎక్కువగా అణచివేతకు గురవుతున్నది ఎవరూ? అని ప్రశ్నించుకుంటే మాత్రం మనకు రెండు సమూహాలు గుర్తుకు వస్తాయి. మొదటిదిబీ ఆదివాసులు. రెండోదిబీ ముస్లింలు. ఆదివాసీ, ముస్లిం సమూహాలు ఈ భూమి మీద వుండడం మెగా కార్పొరేట్లకు ఇష్టం లేదు. ఎందుకంటే, ఆదివాసుల కాళ్ళ కింద వుండే ఖనిజాలు, ముస్లిం దేశాల్లో వున్న చమురు నిల్వలు మొత్తంగా వాళ్ళకు కావాలి. రాజకీయాలను, ఆర్థిక వ్యవస్థను మనం తరచూ విడదీసి చూస్తుంటాం. అవి ఒకే శరీరానికి వున్న రెండు తలలు అనుకోం. పైగా, మోదీ ప్రధాని కావడం వల్ల కొన్ని మెగా కార్పొరేట్ల సంపద పెరుగుతోంది అనే అపోహలో ఉంటాము. కానీ తమ సంపదను పెంచుకోవడానికి మెగా కార్పొరేట్లు తగిన ప్రధానమంత్రిని కూడా ఎన్నుకోగలవేమో అన్న ఆలోచన మనకు రాదు. ఆదివాసులు, ముస్లింలను అంతరించిపోతున్న జాతులు అనాల్సినంతగా పరిస్థితులు మారిపోతున్నాయి. చంపాల్సిన కుక్కను పిచ్చిది అని ప్రచారం చేయాలన్నది ఓ కుటిలనీతి. ఇప్పుడు ఆదివాసులు, ముస్లింల మీద అలాంటి కుటిల ప్రచారమే జరుగుతున్నది. "ఆదివాసులు అనాగరీకులుబీ ముస్లింలు మూరు?లు"...- ఇదీ ఆ ప్రచారం సారాంశం. ఈ ప్రచారాన్ని ఎక్కువమంది నమ్మరు. కానీ ఓటర్లలో ఓ మూడోవంతు నమ్మి ఓటేసినా దేశాధినేతలు మళ్ళీమళ్ళీ గెలువగలరు. ఆ మధ్య కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతిని (%ఖజజ%) అమలు చేయాలని ఒక ప్రయత్నం మొదలెట్టింది. ముస్లిం సమూహాన్ని ఇబ్బంది పెట్టడానికి తాము ఒక చట్టాన్ని తెస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ పెద్దలు గట్టి సంకేతాలు ఇచ్చారు. తమ ప్రత్యేక ఉనికిని కోల్పోతున్నట్టు ముస్లిం సమాజం కూడ ఆందోళన చెందింది. మైదాన సమాజం 'అనాగరికులు' అంటూ తరచూ కించపరిచే ఆదివాసులకు ఈ చట్టం వెనుకనున్న అసలు కుట్ర అర్థం అయింది. మన దేశంలో ప్రస్తుతం ఏడు వందల రకాల ఆదివాసీ సమూహాలు ఉన్నాయి. ప్రతి ఒక్క సమూహమూ ప్రత్యేకమైన ఆచార వ్యవహారాలని పాటిస్తాయి. వైవిధ్యపూరితమైన తమ సంస్కృతిని అంతం చేయడానికే ఉమ్మడి పౌర స్మృతిని తెస్తున్నట్టు వాళ్ళకు బోధపడింది. ఆదివాసి సంఘాలు ఝూర?ండ్‌లో పెద్ద సభ జరిపి ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళన చేయాలని తీర్మానం చేశాయి. నక్సల్‌బరీ - శ్రీకాకుళం రైతాంగ సాయుధ ఉద్యమాల రూపంలో భారత గడ్డ మీద కమ్యూనిజానికి తిరిగి ప్రాణం పోసింది ఆదివాసులే. ఆ ఉద్యమాలను చూసి ఉలిక్కిపడిన ప్రభుత్వాలు మైదాన ప్రాంతాల్లో భూపరిమితి చట్టాల్ని, అటవీ ప్రాంతాల్లో ఆదివాసీ భూముల పరిరక్షణ చట్టాల్ని తెచ్చాయి. ఇప్పుడు ఆ చట్టాలను వరుసగా రద్దుచేసే పనిలో పడ్డాయి.







మణిపూర్‌లోని కొండలు అటవీ భూముల మీద ఆదివాసులైన కుకీ-జోలకు సాంప్రదాయిక హక్కు ఉంది. లోయలో ఉండే నాగరీకులయిన మెయితీలకు కూడా కొండలు, అటవీ భూముల మీద హక్కు కల్పిస్తూ కొత్త చట్టం చేయడంతో అక్కడ మంటలు రాజుకున్నాయి. ఇదంతా బహిరంగ రహస్యమే. దీని వెనుక అంతకుమించిందేదో ఉందని కుకీ-జోలకు గట్టి అనుమానం. ఏడాదిన్నరగా అల్లర్లు చెలరేగుతున్నా మణిపూర్ మీద ప్రధాని కనీసం స్పందించలేదు. వారు మౌనంగా వుంటూనే పార్లమెటులో ఇంకో పని చేశారు. అంతర్జాతీయ సరిహద్దుల నుండి వంద కిలోమీటర్ల లోపు ఉన్న అటవీ భూముల్ని దేశ ప్రయోజనాలకు అవసరమైన వ్యూహాత్మక ప్రాజెక్టుల కోసం వాడుకునేలా చట్ట సవరణ చేశారు. ఇండియాకు ఏడు దేశాలతో అంతర్జాతీయ సరిహద్దులు ఉన్నాయి. వీటి పొడవు 15 వేల కిలోమీటర్లు. ఆ లెక్కన అటవీ భూముల సవరణ చట్టం కేటాయించిన భూముల విస్తీర్ణం దాదాపు 15 లక్షల చదరపు కిలోమీటర్లు. అంటే, 37 కోట్ల ఎకరాలు. ఇంతటి విస్తీర్ణమయిన భూమిని ఎవరి కోసం సేకరిస్తున్నారూ అనేది ఇప్పుడు చాలామందిని వేధిస్తున్న ప్రశ్న. దేశానికి వ్యూహాత్మక ప్రాజెక్టులంటే రక్షణ శాఖ ప్రాజెక్టులని ఎక్కువమంది భావిస్తారు. ఆదానీ, అంబానీలకు అవసరమైన భూముల్ని కూడ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రయోజనాలకు అవసరమైన వ్యూహాత్మక ప్రాజెక్టులుగా పరిగణించే వీలు లేకపోలేదు.

# రైతు భరోసా పై ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్





-బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా
-అధిక సంఖ్యలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు
-మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపా.

**నల్లబెల్లి,జనవరి 6,తరంగాలు**

రైతు భరోసా పై మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,నర్సంపేట మాజి MLA పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ఎన్ హెచ్. 365 శనిగ రం క్రాస్ రోడ్డు దగ్గర నిరసన, మహా ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు. బానోతు సారంగపాణి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వరంగల్ లో రాహుల్ గాంధీ తో నిర్వహించిన ఎన్నికల సభలో రైతు బంధు పేరు మార్చి రైతు భరోసాగా ఒక సంవత్సరంలో ఎకరానికి 15000 ఇస్తానని రాహుల్ గాంధీ చేత హామీ ఇప్పించడం జరిగింది ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధును రైతు భరోసా చేసి దానిని సంవత్సరానికి 12 వేల రూపాయలుగా ఇస్తామని చెప్పడం ఇది కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల కుట్రపూరిత చర్య నిన్న తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వరంగల్ నగర పర్యటనలో ఉండగా వారికి సామరస్య పూర్వకంగా ఈ రైతు భరోసా కోసం వినతి పత్రం ఇవ్వడంకోసం ప్రయత్నించగా బిఅరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజి శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని పోలీసుల చేత అక్రమంగా హౌస్అరెస్టు చేయించడం జరిగింది. హామీలు నెరవేర్చమని అడగగా పోలీసుల చేత అక్రమ అరెస్టులను చేపిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరి పైన నిరసన తెలియజేశారు. రైతు భరోసాను 15000 రూపాయలు ఇవ్వడం ద్వారా తెలంగాణ రైతన్నకి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని ధర్నా కార్యక్రమంలో నిరసన వ్యక్తం చేశారు.6 గ్యారంటీ ల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత ఆరు గ్యారెంటీలను మూసీ నదిలో కలిపి తెలంగాణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయడం జరిగింది.ఇప్పటికైనా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి లేనట్లయితే ఇంకా ఇలాంటి ధర్నాలు రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీ ధర్ , మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్ , మాజి మార్కెట్ వైస్ చైర్మన్ పాలేపు రాజేశ్వర్ రావు ,పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త పల్లి కోటి లింగా చారి , క్లస్టర్ ఇంచార్జి లు గందే శ్రీనివాస్ గుప్తా , ఇంగ్లి శివాజీ , మామిండ్ల మోహన్ రెడ్డి , తక్కళ్ళ పల్లి మోహన్ రావు తో పాటు నల్లబెల్లి మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజప్రతినిధులు ,నాయకులు అధిక సంఖ్యలో హాజరై మహాధర్నా కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

## కాంగ్రెసు పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**ఆలేరు ఆర్సీ, జనవరి 06(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని ఏ బి ఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులను , ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు . ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వేరు అమలు చేస్తున్న తీరు వేరు అని పొంతన లేని ప్రభుత్వాన్ని గద్దె దింపాలని అన్నారు . మన కేసీఆర్ హయాంలో రైతులను , ప్రజలను కన్న బిడ్డల లెక్క చూసుకున్న ఏకైక నేత కేసీఆర్ అని అన్నారు మాది ప్రజా పాలన అని చెప్పుకునే ప్రభుత్వం ఇది ప్రజా పాలన కాదు పనికి రాని పాలన అని అన్నారు .

## కూసుమంచిలో వేగవంతంగా ఇందిరమ్మ మోడల్ ఇళ్ళు నిర్మాణం..

-నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు



**పాలేరు ఆర్సీ.06జనవరి 6: (తరంగాలు)**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంను అమలు చేయగా, కూసుమంచి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ మోడల్ ఇళ్ళు నిర్మాణ పనులు షర వేగంగా జరుగుతున్నాయి..సోమవారం ఆ పనులను కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి , మహ్మద్ హాఫీజుద్దీన్, పెండ్ర అంజయ్య, కంచర్ల జీవన్ రెడ్డి, పోటు లెనిన్, కొండా శ్రీనివాస్ రావు, బానోతు బాసు నాయక్, మంచానాయక్, నాగయ్య, శేకర్ రెడ్డి మోడల్ ఇంటిని పరిశీలించారు. అక్కడ పనులు చేస్తున్న వారితో మట్లాడారు. కొన్ని సూచనలు చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. అతి త్వరలోనే గౌరవ రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన ఉంటుందని, జనవరి 10 నాటికి ఇళ్ళు నిర్మాణం పూర్తి కావాలని బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్ అధికారులకు, కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి కి సూచించారు. సంక్రాంతి పండుగ లోపు మోడల్ ఇంటిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అతి త్వరలోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇంటిని అద్భుతంగా నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు హాజరైయ్యారు.

## ప్రజావాణిలో నీటి సమస్యలపై అధికారులను నిలదీసిన మాజీ ఎమ్మెల్యే



**తరంగాలు కుత్బుల్లాపూర్**

కత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వాటర్ వర్క్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని వివిధ డివిజన్లలో ఆదర్శనగర్, దేవభూమి నగర్, మెట్కాన్ గూడ, శారదా కాలనీ, కెకెఎమ్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, కళావతి నగర్, శ్రీవేను ఎంక్లవ్, చింతల్, సూరారం కాలనీ, జగద్గిరిగుట్టలో నీళ్లు లో ప్రెజర్ సరిపడే త్రాగునీటి సమస్యలపై జనరల్ మేనేజర్ అశోక్ ల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా అధికారులను నిలదీసి ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చూడాలన్నారు.అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రజల సంక్షేమం కోసమే అన్నారు.ప్రజావాణిలో వచ్చిన సమస్య పరిష్కరించే ప్రయత్నం చేసి ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన విధానం అధికారులు మర్చిపోయి.. ఈ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయాలనీ చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.మళ్లీ ఈ విధంగా చేస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అధికారుల తెలియజేసారు.

## మద్యం మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**పినపాక ఆర్ సి /తరంగాలు**

మద్యం మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం కరకగూడెం మండల పరిధిలోని రేగాళ్ళ గ్రామం లో చోటు చేసుకుంది . పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం రేగాళ్ల గ్రామానికి చెందిన పాయం సతీష్ కుమార్ (28 ) మద్యం మత్తులో పురుగుల మందు తాగి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మరణించాడు. తండ్రి పాయం పుల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు

## ఎన్ఎస్యుఐ గొల్ల జాన్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ స్మారక క్రీడా పోటీలు

-ప్రారంభించిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే



**తరంగాలు కుత్బుల్లాపూర్**

తెలంగాణ ఎన్ఎస్యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో చింతల్ హెచ్ ఎమ్ టి గ్రౌండ్స్లో ఇందిరా గాంధీ ఎన్ఎస్యుఐ స్మారక క్రీడా పోటీలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అనేక పాఠశాలలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నాయి.ఈ క్రీడా పోటీలను కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్లో ప్రతి సంవత్సరం ఈ క్రీడలను నిర్వహిస్తున్న గొల్ల జాన్ ఎన్ఎస్యుఐ బృందాన్ని అభినందించారు.మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది ఈ విధంగా క్రీడలను నిర్వహించడం కొనసాగించాలాన్నారు.ఎన్ఎస్యుఐ తరపున గొల్ల జాన్ అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం సంస్థను రాష్ట్ర స్థాయిలో బలోపేతం చేయడం గమనిస్తున్నానని,ఎన్ఎస్యుఐ లో జాన్ నిజమైన నిబద్ధత కలిగిన నాయకుడని శ్రీశైలం గౌడ్ అన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

-ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారి యాదగిరి

**పినపాక ఆర్ సి /తరంగాలు**




ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారి యాదగిరి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు సోమవారం పినపాక మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ గల వసతులను పరిశీలించారు. అనంతరం ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారి యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు హాజర శాతం పెంచాలని అలాగే ఉత్తీర్ణశాతం కూడా పెంచాలని సూచించారు. డ్రాపోర్ట్స్ విద్యార్థుల పట్ల ప్రత్యేకత తీసుకోవాలని తెలియజేశారు. కళాశాలలో గల వస్తువుల గురించి ప్రిన్సిపల్ ఎం సత్యనారాయణ ప్రత్యేక అధికారికి వివరించారు. జిల్లా విద్యార్థి శాఖ అధికారి వెంకటేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థుల పరీక్షలకు సంసిద్ధులుగా చేయడానికి ప్రాక్టికల్ పరీక్షలకు సిద్ధం చేయాలని, వెనుకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని సూచించారు. కళాశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన హెడ్ కానిస్టేబుల్ మల్సూర్



**పినపాక ఆర్ సి /తరంగాలు**

పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ రాజ్ కుమార్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ మల్సూరు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మల్సూర్ మాట్లాడుతూ ఆన్లైన్లో నగదు లావాదేవీలు ఎక్కువైనందున సైబర్ నేరాలు ఎక్కువ అయ్యాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా యూట్యూబ్, ఇంస్టాగ్రామ్ వంటి వాటిలో వీడియోలు చూసి ఉచితంగా నగదు వస్తుందని ఆశపడి మోసపోకూడదు అన్నారు. తెలియని నెంబర్లనుంచి ఫోన్ వస్తే ఎలాంటి ఓటీపీలు చెప్పకూడదని తెలిపారు. వాట్సాప్ లో వెబ్సైట్ లింకులు గుడ్డిగా ఓపెన్ చేయరాదన్నారు. ముఖ్యంగా పండుగలు వస్తున్నందున ఆన్లైన్లో షాపింగ్ చేసేవాలు అఫీషియల్ వెబ్సైట్లోనే వస్తువులు కొనుగోలు చేస్తే మంచిదన్నారు. ఎవరూ కూడా సైబర్ నేరగాల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్ తదితరులు పాల్గొన్నారు.

# 2 కోట్ల విలువైన గంజాయి,డ్రగ్స్ కాల్చివేత

**-831 కేజీల గంజాయి,11 గ్రాముల ఎండిఎంఎ దాహనం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మధిర, నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 91 కేసుల్లో పట్టుబ డిన 831 కేజీల గంజాయి, 11గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను గోపాల్ పేట్ గ్రామం, తల్లాడ మండలంలో ప్రభుత్వ ఆమోదిత ఏ డబ్ల్యు ఎం కన్సటింగ్ లిమిటేడ్‌లో సోమవారం కాల్చి వేశారు. డిస్పో జల్ అధికారి ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్ రెడ్డి అదేశాల మేరకు రూ.2 కోట్ల విలువ చేసే గంజాయి,డ్రగ్స్ ను దాహనం చేశారు. డ్రగ్స్ ను కాల్చి వేసిన అధికారుల్లో డిప్యూటి కమిషనర్ జి.జనార్ధన్‌రెడ్డి అసిస్టేంట్ కమిషనర్ జి.గణేష్,డీసీఈఓ నాగేందర్‌రెడ్డి, ఎస్‌హెచ్‌ఓలు పాల్గన్నారు. గంజాయి,డ్రగ్స్‌ను కాల్చివేసిన ఎక్సైజ్ అధికారులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందిచారు.

## రాజీవ్ గాంధీ నగర్ లో కోటి రూపాయల సి.సి రోడ్డు పనుల పరిశీలన

**-నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**



**తరంగాలు కుత్బుల్లాపూర్** ప్రజా పాలన ప్రభుత్వంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో సుమారు కోటి రూపాయల వ్యయంతో సి.సి రోడ్ పనులను సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు.పనులు జరుగుతున్న తీరును మున్సిపల్ సిబ్బంది ని అడిగి తెలుసుకొని నిబంధనల ప్రకారం విస్తరణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇందులో భాగంగా రాజీవ్ గాంధీనగర్ బస్తి వాసులు వివిధ కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎమ్ సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ క్రిష్ణా రెడ్డి, సాయి రాజ్, కొలన్ జీవన్ రెడ్డి, విష్ణు, కొలన్ బాల్ రెడ్డి, శరత్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు ఎన్ ఎమ్ సి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఎన్నిక



**పాలేరు ఆర్సీ.06జనవరి (తరంగాలు)** కూసుమంచి. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) సమావేశం సోమవారం కూసుమంచి లో సంఘం జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మధ్య భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ.. కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను, అదేవిధంగా 9,10 తరగతుల అల్పాహార బిల్లులు వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి 30 రూపాయలు చెల్లించి కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఎన్నిక సంఘం మండల అధ్యక్షులుగా నెల్లూరు కోటమ్మ, ప్రధాన కార్యదర్శిగా మండవ కృష్ణకుమారి, ఉపాధ్యక్షులుగా చిలక బత్తిని సునీత, పార్వతి, సహాయ కార్యదర్శిలుగా మల్లీశ్వరి, వంకా లక్ష్మీ బయమ్మ, నిర్మల. కోశాధికారిగా కంది నందిని మండల కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి, బోడమ్మ, మల్లమ్మ, లక్ష్మి, జ్యోతి, శాంతమ్మ, సుగుణ, వీరమ్మ, చావాలి, సునీత, రాములమ్మ, పుష్ప, లక్ష్మీ బయమ్మ, మండవ కళ్యాణి, జడ్ పూల శాంతమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నెల్లూరి కోటమ్మ, మండవ కృష్ణకుమారి పేర్కొన్నారు.

# దుర్గా ఓ బి ప్రవేట్ కంపెనీలో జరిగిన ప్రమాద సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి





**-యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ప్రమాద బాధితునికి న్యాయం చేయాలి**

**-కొత్తగూడెం సింగరేణి ఉన్నత అధికారులకు ఫిర్యాదు**

**-చేసిన మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు**

**పినపాక ఆర్ సి /తరంగాలు** మణుగూరు దుర్గా ఓ బి ప్రవేట్ కంపెనీలో జరిగిన ప్రమాద సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలనీ దుర్గా ఓ బి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి బాధితునికి న్యాయం చేయాలనీ కోరుతూ కొత్తగూడెం సింగరేణి ఉన్నత అధికారులకు, అనగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం కి మెయిల్ ద్వారా, డైరెక్టర్ పా కి, జిఎం సేఫ్టీకి, డిప్యూటీ డైరెక్టర్ మైండ్ సేఫ్టీ హైదరాబాద్ మరియు డీజీఎం సేఫ్టీ బి. సీతారాం కి సోమవారం లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా దుర్గా ఓ బి కంపెనీలో ఐదు రోజుల క్రితం జరిగిన ప్రమాద సంఘటనలో స్థానికుడు పప్పుల రామన్ అనే గ్యారేజీ టైర్ సెక్షన్ కాంట్రాక్ట్ వర్కర్ తీవ్రంగా గాయపడి రెండు కాళ్లు విరిగాయని తెలిసి భద్రాచలం ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి బాధితుడ్ని పరామర్శించి నట్లు తెలిపారు ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు నిబంధనల ప్రకారం ఓబి యాజమాన్యం సంబంధిత పర్యవేక్షకులకు సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులకు సమాచారం ఇచ్చి హుటాహుటిన సింగరేణి వైద్యశాలకు తరలించి చికిత్స చేయించాల్సి ఉండగా అందుకు భిన్నంగా ఏరియా సింగరేణి యాజమాన్యాన్ని నిబంధనలను బేఖాతరిచేస్తూ దుర్గ ఓ బి కంపెనీ యాజమాన్యం భద్రాచలం ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేపిస్తున్నారనీ. వీరికి ఇది కొత్తవి కాదని గతంలో కూడా ఇలాంటి ప్రమాద సంఘటనలు జరిగినప్పుడు కార్మికులు అస్వస్థకు గురైనప్పుడు ప్రాథమిక చికిత్స జరిపి గుట్ట చప్పుడు కాకుండా ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చూపిస్తూ ప్రమాదాలను తక్కువగా చూపిస్తూ సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులను డిడిఎంఎస్ అధికారులను పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రమాదాల నివారణకు షిఫ్ట్ ప్రారంభంలో అనునిత్యం సింగరేణి సేఫ్టీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్ ఓ పి కార్యక్రమం కూడా ఇక్కడ పూర్తిస్థాయిలో నిర్వహించనివ్వరనీ జల్ది జల్ది అంటూ హడావిడి చేస్తారనీ ఇదేమిటని వీరి వైఖరి పై ప్రశ్నించిన అండర్ మేనేజర్లను ఓరుమెన్ లను ఎస్ ఓ పి పర్యవేక్షకులపై కూడా వీరు జిఎం స్థాయి అధికారులకు, డైరెక్టర్లకు తప్పుడు సమాచారం ఇవ్వటం లేదా వారిపై దుష్ప్రచారం చేసి వారిని ఇబ్బంది పెట్టిన చరిత్ర దుర్గా ఓ బి కంపెనీకి ప్రత్యేకించి మేనేజర్ ముత్తుకుమార్ కు ఇది అలవాటన్నారు, అందులో ఆయనది అందవేసిన చేయన్నారు. కొంతమంది అధికారులపై, సూపర్వైజర్లపై, కార్మికులపై కూడా మేనేజర్ ముత్తు భౌతిక దాడులు చేసిన సంఘటనలు కోకోల్లలన్నారు. మణుగూరులో ఈ విషయం బహిరంగ రహస్యమని గతంలో కూడా వీరి వైఖరిపై లిఖితపూర్వకంగా పలుమార్లు సింగరేణి యాజమాన్యానికి ఫిర్యాదు కూడా చేశాననీ అయినా ఫలితం శూన్యం అని ఆయన వాపోయారు. కార్మిక సంఘాల నాయకులను కూడా వీరు గేటు దాటి లోనికి రానివ్వరనీ. ఇది ఇలా ఉండగా కంపెనీ స్థాయిలో చిన్న ప్రమాదం జరిగిన ఎంక్వైరీ పేరుతో సూపర్వైజర్లను బాధ్యులను చేసే యాజమాన్యం ఇంత పెద్ద ప్రమాదం జరిగిన ఇప్పటివరకు గోప్యత పాటించటం పలు అనుమానాలకు తావిస్తోందనీ మణుగూరు ఏరియా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు పత్రికా ముఖంగా కూడా ఈ అంశంపై ఆరోపణలు చేస్తున్నాయన్నారు. ఇతర కార్మిక సంఘాలు కూడా ఓబి యాజమాన్యాల వైఖరి పై పలు ప్రమాద సంఘటనలు తప్పుపడుతున్నాయన్నారు.ప్రమాదం లో గాయపడి రెండు కాళ్లు విరిగిన కార్మికుడు రామన్ ను దొంగ చాటుగా భద్రాచలం ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించిన దుర్గా ఓసి 4 ఓబి కంపెనీ యాజమాన్యంపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలనీ, బాధితుడికి న్యాయం చేయాలని కోరుతున్నానన్నారు. గతంలో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సింగరేణి యాజమాన్యం రక్షణ కమిటీలను ప్రమాద స్థలాలను పరిశీలించేందుకు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ ప్రమాద పని ప్రదేశాన్ని సందర్శించి తనిఖీ నిర్వహించి ప్రమాదంపై సమీక్ష జరిపి హయ్యర్ యాజమాన్యానికి నివేదిక సమర్పించేవారనీ.ఇప్పుడు ఆనవాయితీ కనబడుటం లేదని ఇప్పటికైనా రక్షణ కమిటీ సూచనలు పాటించాలని ఓసి 4 మైన్ లో రక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాల డిమాండ్ ను కూడా పరిశీలించాలని, వెంటనే గాయపడిన కుటుంబానికి ఓసి 4 దుర్గా కంపెనీ యాజమాన్యం అండగా ఉండేలా సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకోవాలని, ఇలాంటి ప్రమాద సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగిన కూడా పర్యవేక్షకులకు సమాచారం ఇచ్చి సింగరేణి వైద్యశాలకు తరలించేలా అవసరమైతే మెరుగైన వైద్య చికిత్స అందేలా గాయపడిన వారు త్వరగా కోలుకునేలా చూడాలని సింగరేణి యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు బాబురావు ఆ ప్రకటనలో తెలిపారు. బొగ్గు తీయాలంటే ఓబి తీయటం తప్పనిసరని కానీ ప్రమాదాల పట్ల కూడా ఓబి యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని ఓబి వర్కర్లను అనుక్షణం అప్రమత్తంగా ఉంచే బాధ్యత యాజమాన్యందే నని ఆయన అన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**-కార్పొరేషన్ ఏర్పాటును హర్షిస్తూ కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ సంబురాలు**


**-రేవంత్ రెడ్డి,భట్టి,పొంగులేటి,తుమ్మల, కూనంనేని ఫ్లెక్సీకి పాలాభిషేకం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కొత్తగూడెం:ఎన్నో ఏళ్లుగా పాల్వంచ మున్సిపాలిటీకి పాలకవర్గం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటును హర్షిస్తూ సోమవారం కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాలు జరిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు.స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కక్కటిగా నెరవేరుస్తుందన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారని కొత్వాల తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోండం వెంకన్న, ఎస్ ఎ.జలీల్,సాదం రామకృష్ణ, బద్ది కిషోర్,గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, ఎస్ వి ఆర్ కె. ఆచార్యులు,పైడిపల్లి మహేష్,దేవీలాల్, చింత నాగరాజు,పులి సత్యనారాయణ,భాషాబోయిన అశోక్,దేవా,నగరం ప్రసాద్,ఉపేందర్ నాయక్, కనగాల నారాయణ,శనగ రామచందర్,చాంద్ పాషా,హెచ్.మధు,బాషా,భట్టు వీరు నాయక్,గిరి ప్రసాద్,జెట్టి, సూర్య కిరణ్,మాలోత్ కోటి నాయక్, వడ్లగండి ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సరఫరా,వినియోగాన్ని సమూలంగా నియంత్రించాలి

-విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు
-సైబర్ నేరాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి.
-రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు మరింత పటిష్టమైన రక్షణ చర్యలు
-వీడియో కాన్ఫరెన్స్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అడిషనల్ డీసీపీలు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మాధకద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి క్షేత్రస్ధాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని అడిషనల్ డీసీపీ లు నరేష్ కుమార్,అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు పోలీస్ అధికారులకు ఆదేశించారు.ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు.సైబర్ నేరాలపై అవగాహన సైబర్ నేరగాళ్ల బారిన పడ్డామని గుర్తించిన వెంటనే 1930/ లేదా https://cybercrime.gov.in/ లో నేరుగా ఫిర్యాదు చేస్తే పోయిన డబ్బు వెనక్కి రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయనే విషయాన్ని విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. బాధితుల ఫిర్యాదు పై స్పందించి నేరగాళ్లు వినియోగించిన బ్యాంకు ఖాతాలను గుర్తించి వాటిలో లావాదేవీలను నిలిపివేయడానికి వీలవుతుందని, బ్యాంకు ఖాతాల నుంచి మరో ఖాతాకు జరిగే లావాదేవీలను బ్యాంకులు అమోదించడానికి గంట వ్యవధి ఉంటుంది కాబట్టి నేరగాళ్లు డబ్బును మళ్ళించినా,వాటిని నగదుగా మార్చుకున్నా తిరిగి రాబట్టడానికి తొలి గంటలో ఫిర్యాదు చేయడం ఉత్తమ మార్గమని విషయం పై అవగాహన కల్పించాలని అన్నారు.సైబర్ నేరాల్లో ఎక్కువగా ఓటీపీ సంబంధించినవి,తప్పుడు సమాచారం,మోసపూరిత వాగ్ధానాలతో జరిగే లావాదేవీలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి అప్రమత్తంగా వుండాలా అవగాహన కల్పించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని,ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటా బేస్ (ఐరాడ్) ద్వారా కారణాలు తెలుసుకుని నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు.జిల్లావ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల్లో జరుగుతున్న ప్రమాదాలపై విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టేందుకు జిల్లా రోడ్డు భద్రత కమిటీ పర్యవేక్షణలో అవసరమైన చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని అన్నారు.ఇప్పటికే జిల్లాలో గుర్తించిన 68 బ్లాక్ స్పాట్స్‌ను ఆయా శాఖల వారిగా బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్,స్టాపర్స్,సిగల్ లైట్స్,బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేయడం,వేగ నియంత్రికలు, సూచిక బోర్డుల ఏర్పాటు, జాతీయ,రాష్ట్ర,ఇతర ప్రధాన రహదారులతో పాటు వివిధ గ్రామాలు,ప్రాంతాల నుంచి అనుసంధానం చేసిన రోడ్లపై అవసరమైన చోట్ల వేగ నియంత్రికలు నిర్మించాలని,ఫలితంగా వాహన చోదకుడు వేగాన్ని తగ్గించి, చుట్టుపక్కల వాహనాలను గమనించి ముందుకు వెళ్లే ఆవకాశం వుంటుందని అన్నారు.అదే సమయంలో ప్రధాన రహదారులపై హెచ్చరిక బోర్డులు (సైన్ బోర్డులు),దారి మలుపులను తెలిపే సూచిక బోర్డులు,ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్స్‌ను ఏర్పాటు చేయాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం,కార్లలో సీటు బెల్టు,ఇతర మోటారు వాహన చట్టంలోని నిబంధనలు అమలు చేయడం.ఈ మూడింటిని అమలు చేస్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు.

# పారదర్శకంగా ఓటరు జాబితా

-ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి
-జిల్లాలో 98.15 శాతం మేర ఓటర్ కార్డులు పంపిణీ పూర్తి
-బీసి గురుకులాలలో కామన్ డైట్ అమలు పక్కాగా పర్యవేక్షించాలి
-3 జిల్లాల ఓటర్ సవరణ జాబితా 2025 పై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ పారదర్శకంగా ఓటరు జాబితా ఉండాలని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి.బాల మాయ దేవి అన్నారు.సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లా అధికారులతో ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి.బాల మాయ దేవి సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ,పి.శ్రీనివాస రెడ్డి లు పాల్గొని ఖమ్మం జిల్లాలో ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు.ఓటర్ల తుది జాబితా వివరాలు,జనాభా ఓటర్ల నిష్పత్తి,మహిళలు,పురుషుల ఓటర్ల నిష్పత్తి, డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురణ తర్వాత వచ్చిన దరఖాస్తులు,వాటి స్థితిగతులు, ఓటర్ కార్డుల డెలివరీ వంటి పలు అంశాలను అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ,ఓటర్ల తుది జాబితాను విజయవంతంగా ప్రచురించినందుకు అధికారులు అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.నూతన ఓటర్ల నమోదు కొంత తక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణ సమయంలో మాత్రమే కాకుండా ఇతర సమయాల్లో కూడా స్వీప్ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించుకోవాలని అన్నారు. గతంలో చనిపోయిన పేర్లు తొలగించకుండా ఉన్నాయని,వాటిని ఈ ఓటర్ జాబితా సవరణ ద్వారా తొలగించారా లేదా వివరాలు ఆరా తీశారు.ఓటరు తుది జాబితా వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు సాఫ్ట్ కాపీ హార్డ్ కాపీ అందజేయాలని అధికారులకు సూచించారు.బీసి సంక్షేమ శాఖ పరిధిలో నడిచే గురుకులాలలో పిల్లలకు అందిస్తున్న కామన్ డైట్ అమలు జరిగేలా చూడాలని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ ప్రకారం పిల్లలకు కూరగాయలు,నాన్ వెజ్ భోజనం అందేలా చూడాలని, బీసీ సంక్షేమ హాస్టల్స్ ను ర్యాండంగా చెక్ చేయాలని అన్నారు.రోజు వారి కూరగాయలు రిపీట్ కాకుండా పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ భోజన నాణ్యతను పరిశీలించాలని బీసీ సంక్షేమ శాఖ కమీషనర్ కూడా అయిన బాల మాయాదేవి తెలిపారు.అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ...జిల్లాలో జనాభా ఓటర్ల నిష్పత్తి 695 ఉందని అన్నారు.నూతన ఓటర్ లకు ఓటరు కార్డులు ముద్రణకు పంపామని,జిల్లాలో 98.15 శాతం మేర ఓటర్ కార్డులు పంపిణీ పూర్తి చేశామని అన్నారు.ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో పారదర్శకంగా నిర్వహించామని,ప్రతి దశలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేసామని అన్నారు. ఖమ్మం జిల్లాలో చనిపోయిన ఓటర్ల తొలగింపుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. పంచాయతీరాజ్,మున్సిపల్ శాఖ ద్వారా డెత్ సర్టిఫికెట్ సమాచారం తీసుకుని సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించి నిబంధనలను పాటిస్తూ చనిపోయిన వారి వివరాలను జాబితా నుంచి తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని,వీటికి సంబంధించి మొత్తం 12 లక్షల 30 వేల 572 ఓటర్లతో తుది ఓటర్ జాబితా తయారు చేశామని,మహిళలు పురుషుల నిష్పత్తి 1076 గా ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు.డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించిన తర్వాత ఖమ్మం జిల్లాలో మొత్తం 8582 నూతన ఓటర్లను జాబితాలో నమోదు చేశామని, అదే సమయంలో చనిపోయిన 1641,ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన 3472,రిపీటెడ్ వచ్చిన 127 పేర్లను తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 225 దివ్యాంగ ఓటర్లు ఉన్నారని,డ్రాఫ్ట్ ఓటర్ జాబితాపై వచ్చిన 21 వేల 549 దరఖాస్తులలో ఇప్పటివరకు 18 వేల 411 దరఖాస్తులను ఆమోదించామని, 3112 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో తుది ఓటర్ జాబితా ప్రచురించిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధులకు సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ అందించామని అదనపు కలెక్టర్ తెలిపారు.అనంతరం మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ సమీక్షించారు.ఈ సమావేశంలో పి.ఓ. ఐ.టి.డి.ఏ. భద్రాచలం బి.రాహుల్,మూడు జిల్లాల ఈ.ఆర్.ఓలు,ఏ.ఆర్.ఓలు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా రైతంగానికి మద్దతుగా బిఆర్ఎస్ ధర్నా






**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 06 (తరంగాలు):** మండల కేంద్రంలో రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతాంగానికి మద్దతుగా బీ అర్ ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో రుణమాఫీ కీలకమని, ఇది తక్షణం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతులకు ఎకరానికి ?15,000రూపాయలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం హామీలను అమలు చేసే వరకు పోరాటం ఆగదు. రైతుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత" అని అన్నారు.మరోవైపు, సీఎం కేసీఆర్ ప్రారంభించిన రైతు బంధు పథకంకి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఐక్య రాజ్య సమితి ఈ పథకాన్ని ప్రత్యేకంగా ప్రశంసించింది. రైతుల సంక్షేమానికి ఆదర్శంగా నిలిచిన ఈ పథకం దేశవ్యాప్తంగా ప్రశంసలందుకుంటోంది.ఇప్పుడేమో రైతుల పాలిట రాబందుగా మారిన రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమానికి విఘాతం కలిగిస్తున్నారు" అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,లేకపోతే బీ అర్ ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటుంది అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు కడారి శంకర్, మహిళా నాయకురాలు గోలి కవిత రెడ్డి, బిఆర్ఎస్ మాజీ ఉపసర్పంచ్ నరేష్, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు


## ప్రియాంకా గాంధీ పై భాజాపా నాయకుడు రమేష్ బిదూరి అనుచిత వ్యాఖ్యలు

ఖండించి దిష్టిబొమ్మను తగలేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సోమవారం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ పై భాజాపా నాయకుడు రమేష్ భీదూరి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ గా వెల్లి రమేష్ భిదూరి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ భిందూరి చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో లో ఆందోళనలు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బాల.సౌజన్య,నగర మేయర్ పూనకొల్లు.నీరజా కాంగ్రెస్ అనుబంధ విభాగాల అధ్యక్షులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు మహిళా విభాగం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్



**కేసముద్రం, జనవరి 6, (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కేసముద్రం మండలానికి చెందిన 55 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు 1,619,000 రూపాయల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న,గ్రామ కమిటీ అధ్యక్షులు యకబ్రం,నేరేటి కొమరయ్య, వాంకుడోత్ భేలియా,శంకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రభాకర్ గౌడ్ ఇతరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఖమ్మంజిల్లా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన రాకసి తండా గ్రామస్తులు...



**పాలేరు ఆర్సీ. 06జనవరి. (తరంగాలు).**
ప్రజావాణి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మమీల్ ఖాన్ ని తిరుమలాయపాలేం మండల పరిధిలోని రాకసితండ గ్రామస్తులు కలిశారు..ఇటీవల వరద ఉధృతికి కొట్టుకుపోయిన ఇళ్లను ప్రభుత్వం తరపున ఇల్లు కట్టించి. బాధితులకు న్యాయం చేయాలని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోతు మోహన్ కోరారు, అదేవిధంగా దేనికి పనికి రాకుండా అయినా పంట పొలాలను సరిచేసి తిరిగి వ్యవసాయానికి అనుకూలంగా ఉపయోగకరంగా చెపించి మా తండా కు న్యాయం చేయాలి అనీ కోరారు. పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోత్ మోహన్ కోరారు...దీనికి స్పందించిన కలెక్టర్ బాధితులందరికీ ప్రభుత్వం తరఫున న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో తిరుమలాయమండలం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్మీర మోహన్, మరియు దేశ్య, శంకర్, దాసు, తదితరులు పాల్గొన్నారు..

# సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషిచేస్తా


**-బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..**



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు కాలనీలలో పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**బిజెపి ఓబీసీ మోర్చా నాయకుల డిమాండ్**



**కేసముద్రం,జనవరి 6, (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో ఓబీసీ మోర్చా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగిపండ్ల అశోక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించుతామన్న హామీని అమలు చేయాలని అన్నారు.అదేవిధంగా ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల బడ్జెట్ బీసీలకు కేటాయిస్తామని హామీ సైతం అమలు కాలేదని,గత సంవత్సరం ఈ సంవత్సరానికి 20వేల కోట్లు మొత్తం 40 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రకటించాలని బిజెపి ఓబిసి మోర్చా తరఫున డిమాండ్ చేశారు.బీసీలకు న్యాయం జరగకుంటే ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి ఉద్యమం చేపట్టి బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం జరుపుతామని తెలిపారు.బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారం వచ్చిన ఆరు నెలల్లో బీసీల రిజర్వేషన్ పెంపు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతం బీసీల రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి,మండల నాయకుడు బొల్లోజు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబానికి కాదు. కూలి చేసే ప్రతి కార్మికుడికి ఇందిరమ్మ ఆత్మీయ భృతి ఇవ్వాలి.

**-తిమ్మిడి హనుమంతరావు.**

**-ఎఐపికేఎంఎస్ జిల్లా కార్యదర్శి డిమాండ్.**

**పాలేరు ఆర్సీ.06జనవరి(తరంగాలు) .**
అసెంబ్లీ ఎన్నికలలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల ప్రణాలికలో అనేక వాగ్దానాలు చేసి అధికారం లోకి వచ్చి ఇచ్చిన హమీ లు తుంగలో తొక్కుడుందని ఖమ్మం జిల్లా అధ్యక్షులు రేపాకల శివలింగం, ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు దూయ్యాబట్టారు. 04-01-2025 న మంత్రివర్గం తీర్మానల్లో హామీలను విస్మరించారాని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరాలనికి జీవన భృతి 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చి. గెలిచినా ఒక సంవత్సరంకు "చావు కబురు సల్లగా చెప్పినట్టు "కూలీ చేసే కార్మికుడి కాకుండా భూమిలేని కుటుంబానికి ఇస్తామని ప్రకటించడం శోచనియమన్నారు. రాష్ట్రం లో 60 లక్ష ల మంది కూలి పనిచేస్తుంటే వారందరికీ ఇవ్వకుండా 10-12 లక్షల మందికి ఇచ్చి చేతులు



దులుపు కోవాలని చూస్తోందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ ప్రకటన తో రాష్ట్రము లో 60లక్షల మంది కూలీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా 15 వేలకు కాకుండా 12వేల కుదించడం అన్యాయం, మోసమని అదే సమయంలో కౌలు రైతులకు ఇచ్చిన హామీని సైతం తుంగలో తొక్కారని అన్నారు. రైతులకు మోసం చేయడమేనని., అందుకుగాను తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణచెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. రైతు భరోసా 15000 అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తానని ప్రకటించి. ఇంకా 15 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయకుండా రేపు మాపంటూ కాలం గడుపుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు..రుణమాఫీ కాని వారందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని..రైతు కూలీలకు .. మూడు ఎకరాల లోపు ఉన్న ప్రతి కార్మిడికి 12 వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు. కౌలు రైతులకు రైతు భరోసాని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు నేటికీ ప్రజా పాలన సంవత్సరం పూర్తవుతున్న దరఖాస్తు పెట్టిన ఇంతవరకు అవి పరిష్కరించలేదని ఇప్పటికైనా వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు.
.

# రామకోటి రామరాజు కు భద్రాచల ముక్కోటి ఏకాదశి ఆహ్వానం

**-శ్రీరామకోటి భక్త సమాజ సంస్థ చేస్తున్న సేవకు గుర్తింపు**

**తరంగాలు గజ్వేల్**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈనెల 10వ తేదీన కన్నుల పండుగగా జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు (ముక్కోటి ఏకాదశి) కి గాను సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థకు ప్రత్యేక ఆహ్వానాన్ని పంపింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు,భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల దేవస్థానం వారు మా సంస్థ చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు గుర్తించి ప్రతి సారి ప్రత్యేక ఆహ్వానాన్ని పంపడం ఆనందంగా ఉందన్నారు. మా సేవలు గుర్తించి






ఇలాంటి అవకాశం ఇవ్వడం మాపై ఉన్న భక్తికి నిదర్శనం అన్నారు.ఉత్తరద్వారం ద్వారా ముక్కోటి దేవతల దర్శన భాగ్యం పొందడం ఎన్నో జన్మల పుణ్య ఫలం అని అన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**-మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ డిమాండ్**

**కేసముద్రం , జనవరి 6,( తరంగాలు)**
సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో లాల్ బహదూర్ జాతీయ వ్యవసాయ మార్కెట్ ఎదురుగా బి ఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా సంక్షేమ పథకం పై తీసుకున్న నిర్ణయం పై నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలని అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రజలకు అందజేస్తామని నమ్మబలికి అధికారం చేపట్టారని అధికారం చేపట్టిన తరువాత కాంగ్రెస్ పార్టీ వారిచ్చిన హామీలను మరిచిపోయి తాశ్చర్యం చేస్తూ ప్రజలకు నయవంచన చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ వాళ్లు ఇస్తాం అనుకున్న రైతు భరోసా రూ.15,వేల రూపాయలకు రూ.12, వేల రూపాయలే నిర్ణయించారని కళ్యాణ లక్ష్మి,సంక్షేమ పథకంలో తులం బంగారం ఇస్తామని చెప్పిన వాళ్లే ఈరోజు వరకు ఎవరికి ఇవ్వలేదని దుయ్యబట్టారు. అన్ని సంక్షేమ పథకాల పెన్షన్లు పెంచుతామని చెప్పారని ఇప్పటివరకు ఏ సంక్షేమ పెన్షన్ కూడా పెంచలేదని,కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు రూ 15, వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి మోసం మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు చనిపోతే వారికి రైతు భీమా గత ప్రభుత్వంలో ఐదు లక్షల రూపాయలు వచ్చేటి, ఈ ప్రభుత్వంలో చనిపోయిన రైతులకు ఇంతవరకు ఎలాంటి భీమా





వర్తింప చేయలేదని, భవిష్యత్తులో ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని దీనికి తగిన బుద్ధి ప్రజలే చెప్తారని అన్నారు.బి.ఆర్.ఎస్ పార్టీ తరఫునుండి మహబూబాబాద్ నియోజకవర్గంలో ని ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన వెంట ఉండి వారి ఆపదను తీర్చడానికి వెంట ఉంటానని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కూడా ధైర్యంగా ప్రజల కోసం ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వారి వెంట ఉండి ధైర్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ ఐక్యత చాటి బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులను గెలిపించుకోవాలని కోరారు.ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రైతులను ప్రజలను యువతను వెంటబెట్టుకొని వారికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వోలం చంద్రమోహన్ ,పిఎసిఎస్ చైర్మన్ దికొండ వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, కొమ్ము రాహుల్, మాజీ మార్కెట్ డైరెక్టర్ హరీష్ నాయక్, టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మండల కమిటీ అధికార ప్రతినిధి మోడం రవీందర్ గౌడ్ మండల నాయకులు గణపురం రమేష్, దుబ్బాక వెంకన్న ,తారా సింగ్ అన్నపాక వెంకన్న ఊకంటి యాకుబ్ రెడ్డి, లింగాల పిచ్చయ్య, ధరావత్ బిమ్లా నాయక్, రఫీ, రాజేష్,గుంజపడుగు కొమ్మల్, మోడం రాజు,రామ్ సింగ్, అజ్మీర రాజు, రమేష్ వెంకన్న వ్యాగియ, బుర్ర కుమారస్వామి ,సాయి,కముటం స్వామి, పందుల సంజీవ, రామ్మూర్తి, చిరగొని యాక సాయిలు, గడ్డం యాగమూర్తి, యాకరాజ్యం,సంకు శ్రీనివాస్ రెడ్డి,తరాల విజయ్, రామ్ సింగ్, తదితరులు

# ఏసీబీ వలలో అవినీతి పోలీస్ అధికారి










-ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టి రిమైండ్ కు తరలించనున్నట్టు పత్రికకు వివరాలు వెల్లడించిన ఏసీబీ డిఎస్పి సాంబయ్య





Press Note No. 01 Date: 06.01.2025

CIRCLE INSPECTOR OF POLICE, THORRUR, MAHABUBABAD DISTRICT IN ACB NET

ACB has registered a case of criminal misconduct against the Accused Officer (AO), Sri Karri Jagadish, Circle Inspector of Police, Thorrur, Mahabubabad district. On 02-10-2024, the AO demanded bribe amount of Rs. 4,00,000/- from the complainant to show official favor, i.e., specifically to instruct the SI of Police, PS Danthalapalli, not to arrest the complainant in Cr. No. 132/2024, to issue a 35(3) BNSS notice to him, and to ensure that he is not harassed in the future. Further, the AO initially accepted an amount of Rs. 2,00,000/- as part of the bribe and demanded the remaining amount. Thus, the Accused Officer performed his duty improperly and dishonestly to obtain undue advantage.

The details of the complainant are not being revealed due to security reasons.

Therefore, the AO Sri Karri Jagadish, Circle Inspector of Police, Thorrur, Mahabubabad district has been arrested and will be produced before the Hon'ble III Additional Sessions Judge for SPE & ACB Cases, Warangal. The case is under investigation.

Call phone number-1064 (Toll Free Number):

In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB, i.e., 1064 for taking action as per Law.

P.R.O.
Anti-Corruption Bureau,
TS., Hyderabad.

**తొర్రూర్ జనవరి 6 తరంగాలు**

ఐదు లక్షలు డిమాండ్ చేసి రెండు లక్షల లంచం తీసుకున్నాడని ఏసీబీ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ అవినీతి అధికారి అయిన తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కె జగదీష్ పై ఏసీబీ అధికారులు విచారణ చేపట్టి సీఐపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది. ఈ విషయంపై ఏసిబి డిఎస్పి సాంబయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత రెండు నెలల క్రితం పిడిఎస్ బియ్యం లారీని పట్టుకోవడం జరిగిందని, బియ్యం లారీ యజమాని నుండి ఐదు లక్షల రూపాయలను తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే జగదీష్ డిమాండ్ చేసి 2024 అక్టోబర్ 3 తేదీన 2 లక్షల రూపాయల నగదును తీసుకోవడం జరిగిందని, మిగతా మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని, లారీ యజమాని వేధించగా వరంగల్ లో ఉన్నఏసీబీ స్టేషన్ ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో, పై అధికారుల సూచనల మేరకు తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ పై కేసు నమోదు చేయడం జరిగిందని, డబ్బులు డిమాండ్ చేసినట్లుగా పూర్తి వీడియోలను రికార్డింగ్లను స్వాధీనం చేసుకుని గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారుల ముందు వీడియో రికార్డింగ్లను పూర్తిగా వారి ముందు ప్రవేశపెట్టి సీఐ జగదీష్ ను సోమవారం తొర్రూర్ పోలీస్ స్టేషన్లో ఏసీబీ కస్టడీ కి తీసుకోవడం జరిగిందని, ఆయన తెలిపారు. ఇతడిని వరంగల్ ఏసీబీ స్టేషన్ కు తరలించి మంగళవారం ఉదయం ఎసిబి కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించనున్నట్టు ఆయన వివరాలు వెల్లడించారు.

# సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దారు కు వినతి




**కేసముద్రం, జనవరి 6, (తరంగాలు)**

కేసముద్రం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గోడిషాల వెంకన్న మాట్లాడుతూ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికి వెళ్లి సర్వే చేశామని ఈ సందర్భంగా, గ్రామాల్లో అర్హులైన వారికి రేషన్ కార్డులు లేవని,పెన్షన్లు,గ్యాస్ సబ్సిడీలు,ఫ్రీ కరెంట్ జీరో బిల్లులు రావడంలేదని,సాగు చేసుకుంటున్నా పోడు భూములకు ఎస్సీలు,బీసీలు హక్కు పత్రాలు రాలేదని అన్నారు. కొందరికి రుణమాఫీ కాలేదని, కల్వల గ్రామంలో సర్వే నెంబరు171, 172 ,173,260 లో ఆరు ఎకరాలు భూమి ప్రభుత్వం భూమి కొనుగోలు చేసికొనుగోలు చేసి ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు పట్టాలు మంజూరు చేసింది కానీ 25 సంవత్సరాలు గడిచిపోయిన నేటికీ పట్టాలు ఇచ్చి స్థలాలు కేటాయించలేదని అన్నారు.సమస్యను పరిష్కరించి అర్హులైన వారికి స్థలాలు ఇచ్చి,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,ఎలాంటి షరతులు లేకుండా భూమిలేని పేదలందరికీ కూలీ భరోసా 12,000 ఇవ్వాలని,రైతు భరోసా ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా పదిహేను వేలు ఇవ్వాలని,ఎన్నికల హామీలు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు చాగంటి కిషన్, నీరుటి జలంధర్, కావటి నరసయ్య, అల్పుగొండ సావిత్ర, పొన్నాల జ్యోతి, శాఖ కార్యదర్శిలు, ముద్రకో, శ్రీను, ముద్రకోల సారయ్య, మల్లెల సుగుణమ్మ,నాంపల్లి నాగమ్మ,జిడ్డి వెంకటమ్మ, సయ్యద్ మున్ని, ఎస్ డి. ఇమ్రాన్, పులిగుజ్జ సౌందర్య,పొడిశెట్టి వెంకటలక్ష్మి, బయ్యలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డు నాగేశ్వరరావుకు గాన కోకిల అవార్డు




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

రచన గాయకుడు ఉద్యమ కళాకారుడు బొడ్డు నాగేశ్వరరావు కు గాన కోకిల అవార్డు లభించింది.కడు భీవరికంతో పుట్టి రెక్కాడితే డొక్కాడని నాగేశ్వరరావు ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామనికి చెందినవాడు.తను నమ్ముకున్న గాళానే కన్నతల్లిగా భావించి పాటకే ప్రాణంగా ఆటనే ఆయువు గా పెట్టుకొని బ్రతుకుతున్న బొడ్డు నాగేశ్వరరావుకు ఫీపుల్స్ మూమెంట్స్ సంస్థ అధ్యర్యంలో ప్రతి యేటా సామాజిక కళారంగాలలో విశిష్ట సేవలు చేసిన వారికి పురస్కారం ఈ ఏడాది బొడ్డు నాగేశ్వరరావుకు వరించింది.ముస్మాబాద్ పట్టణంలో సంస్థ ఆధ్యర్యంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి చేతులు మీదుగా నాగేశ్వరరావు కు ఈ పురస్కారం అందుకునాడు. నాగేశ్వరరావు గత 20 సంవత్సరములగా వివిధ కళారూపాలు, సామాజిక కార్యక్రమాలు ద్వారా తను వ్రాసి పాడిన ఉద్యమ గీతాలు, కరోనా మహ్మమారిపై ప్రాసిన పాటలు ఆకట్టుకున్నాయి.దేశానికి వెన్నుముక అయినా రైతు, జవాన్లపై పాడిన గీతాలు బతుకమ్మ పాటలు,సామాజిక గీతాలకు ఈ అవార్డు లభించింది. నాగేశ్వరరావుకు ఈ అవార్డు లభించడం పట్లనాతోటి కళాకారులు,స్నేహితులు,ప్రజా పతి నిధులు హర్షం వ్యక్తం చేశారు.

# వేం నరేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన సిరిల్ లారెన్స్



**హన్మకొండ ప్రతినిధి జనవరి 06 తరంగాలు)**

హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని గృహంలో కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకం గా కలిసి నూతన సంవత్సరా శుభాకాంక్షలు తెలియజేసిన 47 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు సిరిల్ లారెన్స్

# రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సారంగుల బాల సుబ్రహ్మణ్యం

-ఎన్.హెచ్.ఎం. ఆల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రమణ్యం



**హైదరాబాద్ జిల్లా,06 జనవరి,తరంగాలు :**

ఏఐటియుసి అనుబంధం ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సారంగుల బాల సుబ్రహ్మణ్యంను నియమిస్తూ రాష్ట్ర కౌన్సిల్లో సమావేశంలో రాష్ట్ర ప్రధాన ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ...ఎన్ హెచ్ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తనపై నమ్మకం తో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఏఐటియుసి కౌన్సిల్ మెంబర్ మరియు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన రామ రాజేష్ ఖన్నా కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే డా.మురళి నాయక్ కు సమగ్ర శిక్ష ఉద్యోగుల వినతి.....




**మహబూబాబాద్ బ్యూరో జనవరి 6 ( తరంగాలు)..**

మహబూబాద్ పట్టణ కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 27 రోజులుగా సమ్మె చేస్తున్న సందర్భంలోఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ వారి యొక్క సమస్యలను విన్నవించి ప్రభుత్వం తొందర్లోనే మాకు ఇచ్చినటువంటి మాటను నిలబెట్టుకునే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న ఎమ్మెల్యే వినతిపత్రం ఇచ్చారు.మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్న కాలంలో వారి వారి జిల్లా కేంద్రాలలో మన కాంగ్రెస్ నాయకులు అంతా వెళ్లి వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది. అందులో భాగంగా నే అప్పటి పిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి వరంగల్ సమ్మె వద్దకు వెళ్లి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన వెంటనే ఈ సమస్యను పరిష్కరిస్తామని చెప్పినటువంటి ముఖ్యమంత్రి మాట మీద నాకు నమ్మకం ఉంది.నేను హైదరాబాద్ వెళుతున్నాను సీఎంను కలిసి తొందరలోనే మీకు న్యాయం జరిగే విధంగా చూడమని సీఎం ను అడుగుతాను ప్రభుత్వం కూడా సానుకులంగానే ఉంది.ఆర్థిక లోటు వల్ల కొంత సమయం పడుతుంది కావచ్చు అన్నారు. ఏదేమైనా మీ సమస్యను మా కాంగ్రెస్ ప్రభుత్వంమే తీరుస్తుంది అని సమగ్ర శిక్ష ఉద్యోగులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు శాంతన్ రామరాజు,కేజీబీవీల ప్రత్యేక అధికారులను పీజీసీఆర్టీలు స్టాప్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగుల వివిధ విభాగాల ఉద్యోగులు బాబులాల్, ప్రభాకర్, సుధాకర్, బిక్షపతి, నవీన్, ఉదయ్, కల్పన, రాజేశ్వరి, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

## మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీజేపీ ఆఫీస్ ముట్టడి



**ఖమ్మం, 06జనవరి, తరంగాలు:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని, మాల మహానాడు సంఘాల జేఏసీ తో పాటు పలు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం లో బిజెపి పార్టీ ఆఫీసు ను ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నేత గుంతేటి వీరభద్రం మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్,మాల మహానాడు నేతలు దామల్ల సత్యనారాయణ,కొరివి దయానంద్,కొట్టే సుధాకర్, దాసరి శ్రీనివాస్,గాదరి బాబు, కరాటే వేణు,జమ్మి వీరబాబు, పేరం మల్లయ్య, కుమ్మరి వీరబాబు, దారా సంజీవరావు, నల్లపు రమేష్, బింద రమేష్, చింతపల్లి వెంకన్న, నారుమల్ల వెంకన్న, మీనయ్య, తోగరు భాస్కర్, ఫిరంగి నరసింహారావు, మున్నా, అంతోటి నవీన్, సైదా చప్పిడి ప్రభాకర్,జి శ్రీనివాస్,పి ఉపేందర్,జంగం రమేష్, తొగరు రమేష్,చింతల రవి, ఎజ్జు ఏలియా, కొర్లపాటి చిరంజీవి, కొట్టే నాగేందర్, నామ ఏసురత్నం, కొప్పుల రామారావు,జి అంజి, చింతమల్ల బాబు, అంబడపూడి పేతురు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ విశ్వ విద్యాలయాల వాలీబాల్ పోటీలకు ఉప్పరపల్లి క్రీడాకారులు






**వర్ధన్నపేట,06జనవరి, తరంగాలు:**
వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామ క్రీడాకారిణిలు సూర అనుకావ్యంజలి,దాడి వైష్ణవి, తుమ్మ చందనలు తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ వరంగల్ పశ్చిమ డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తూ తమ క్రీడా ప్రతిభతో సౌత్ జోన్ (దక్షిణ మండలం ) అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ మహిళల పోటీలలో పాల్గొనే కాకతీయ విశ్వవిద్యాలయం జట్టుకు,తమ్ముడబోయిన అనూష, కీర్తి ఆరికలు సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ సిరిసిల్ల డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్య అభ్యసిస్తూ శాతవాహన విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపిక అయ్యారని వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి వాలీబాల్ కోచ్ జే రఘువీర్ ఉప్పరపల్లి వ్యాయామ ఉపాధ్యాయులు బి వీరస్వామి తెలిపారు. ఈ అంతర్ విశ్వవిద్యాలయ పోటీలు ఈనెల 8 నుండి 12వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై పట్టణము జె పి ఆర్ విశ్వవిద్యాలయంలో జరుగునని తెలిపారు.అను కావ్యంజలి కాకతీయ జట్టుకు,అనూష శాతవాహన జట్టుకు కెప్టెన్లుగా ఎంపిక అయ్యారని తెలిపారు.ఈ క్రీడాకారిణిలు గతంలో కూడా వివిధ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారు. అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపికైన ఉప్పరపల్లి క్రీడాకారుని లను తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు కార్యదర్శి ఎన్ వి హనుమంత రెడ్డి,కేయూ క్రీడా కార్యదర్శి,ప్రొఫెసర్ వై వెంకయ్య కళాశాల ప్రిన్సిఫాల్స్ జి శ్రీలత, డాక్టర్ శర్మ, పీడీలు జ్యోతి,దేవికలు కేయూ కోచులు సోమన్న, వెంకటస్వామి, లావణ్యలు వరంగల్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, కార్యదర్శి జే రఘువీర్, ఉప్పరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వేణు, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య, ఉప్పరపల్లి గ్రామస్తులు పాఠశాల పూర్వ విద్యార్థులు అభినందించారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



**శేరిలింగంపల్లి తరంగాలు:**
ఆల్విన్ కాలనీ124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ హౌస్ నెంబర్ 250gf లో నివసించే లక్ష్మణ్(55) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. యాదగిరి, ఆదర్శ్, కాలనీ వాసులు తదితరులు

# విద్యార్థులు ఆంగ్లంలో సంభాషించేలా తయారు చేయాలి





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రతి విద్యార్థిపై శ్రద్ధ వహిస్తూ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందించాలి**
**-కొణిజెర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఆనంద్ కలెక్టర్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం కొణిజర్ల:**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి అనర్గళంగా ఆంగ్లంలో సంభాషించేలా తయారుచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి కొణిజెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని జిల్లాలో ముందస్తుగా 16 పాఠశాలల్లో ప్రారంభించి,తరువాత మరో 18 పాఠశాలలకు విస్తరించడం జరిగిందని, మొత్తం 61 మంది హైస్కూల్ టీచర్స్ కు ఒక రోజు వర్క్ షాప్ లో అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. రోజువారి జీవితంలో మాట్లాడే విధంగా పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ ఉపయోగపడుతుందని అన్నారు.పాఠశాలలను సందర్శించే సమయంలో ఇంగ్లీషులో పరిజ్ఞానం ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థులు మాట్లాడేందుకు భయపడటం,సిగ్గు పడటం గమనించానని,దీనిని తొలగించేలా మనం పని చేయాలని అన్నారు.తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లో కూర్చున్న విద్యార్థులను సైతం భాగస్వామ్యం చేయాలని, దానికి తగిన విధంగా వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు.స్పోకెన్ ఇంగ్లీష్ తరగతి గదులలో పిల్లలను అధికంగా భాగస్వామ్యం చేయాలని,వివిధ రకాల సందర్భాలను వారికి తెలియజేస్తూ పిల్లలతో అధికంగా మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు.రోజువారి జీవితంలో జరిగే అంశాలను ఆంగ్లంలో తెలిపే విధంగా విద్యార్థులను తయారు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.పిల్లలకు ఆంగ్లం తెలిస్తే పోటీ ప్రపంచంలో ఇతరులతో కమ్యూనికేట్ చేయడం చాలా సులభం అవుతుందని అన్నారు. మనం చేపట్టే కార్యక్రమం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్వ్యూలలో చాలా ఉపయోగపడుతుందని, తక్కువ సమయంలో మన గురించి ఇతరులకు తెలిపేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ..పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వీలుగా ఉపాధ్యాయులకు ఒక రోజు వర్క్ షాప్ ద్వారా శిక్షణ అందించడం జరిగిందని, ఇందులో ఉత్సాహంగా ఉపాధ్యాయులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వర్క్ షాప్ లో తెలుసుకున్న అంశాల గురించి ఫీడ్ బ్యాక్ అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వర్క్ షాప్ లో తెలిపిన పద్ధతులను ఉపయోగించాలని, విద్యార్థుల్లో విశ్వాసం పెంచి ధైర్యంగా ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, ఏ.ఏం.ఓ.రవికుమార్,మండల విద్యాశాఖ అధికారి అబ్రహం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, వి.కే.ఎన్ లెర్న్ వర్క్ షాప్ చీఫ్ మెంటర్స్ ఆస్ర,పవిత్ర దీక్షిత్,ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ జే.జగదీష్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా ముస్లిం మైనార్టీ నేత షేక్ ఇమామ్






**-ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపిన షేక్ ఇమామ్**
**-షేక్ ఇమామ్ కు శాలువా కప్పి సన్మానించిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంపు కార్యాలయంలోపార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులుగా 8 మందిని ఎంపిక చేశారు.ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ బలోపేతానికి కృషి చేయాలని సూచన మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎన్నో సంవత్సరాలుగా నమ్మకంగా ప్రధాన అనుచరుడిగా ఉన్న ముస్లిం మైనార్టీ నేత షేక్ ఇమామ్ ను టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా నియమించారు.ఈ సందర్భంగా షేక్ ఇమామ్ ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కి పుష్పగుచ్చం ఇచ్చి శాలువ కప్పి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా ఎంపికైన షేక్ ఇమామ్ కు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శాలువా కప్పి సన్మానించారు.. అదేవిధంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీద షేక్ ఇమామ్ నియామక పత్రంని అందుకున్నారు.ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నేత షేక్..ఇమామ్ భాయ్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా నాకు బాధ్యతలు అప్పగించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 6 వ తేదీ వచ్చిన ఉపాధ్యాయులకు జీతాలందక ఆందోళనలో ఉద్యోగులు

**-ఉద్యోగుల సంక్షేమం విస్మరిస్తారా సిపిఐ**

**నంద్యాల తరంగాలు:**
నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయం నందు సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రతినెల జీతాల కొరకు కూడా ఆందోళన చేసి ఉద్యమాలు చేసి అలసి పోయారు.కసితో గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఈ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు తప్పకుండా ప్రతి నెల ఒకటో తేదీ జీతాలు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరవ తేదీ వచ్చిన ఉద్యోగులకు జీతాలు చెల్లించలేకపోయారంటే ఉద్యోగుల సంక్షేమాన్ని



విస్మరిస్తున్నారా,కేవలం సంక్షేమ పథకాలపైనే ధ్యాస ఎక్కువగా ఉంచుకుంటున్నారా అలా అనుకుంటే గత ప్రభుత్వం సంక్షేమ పథకాల పేర్లతో లక్షల రూపాయలు ఉద్యోగుల సొమ్ము పంచింది. అయినా ఆ ప్రభుత్వానికి ఉద్యోగులు గుణపాఠం చెప్పిన విషయం ఈ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. ఏది ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా మాత్రమే మళ్ళీ అధికారంలోనికి వస్తాము అనే భ్రమలు ఉంటే జగన్ ను చూసి అయినా సరే తన పంతాను మార్చుకొని ఉద్యోగులకు రావలసినటువంటి అన్ని సదుపాయాలు సకాలంలో సమకూర్చకపోతే ఉద్యోగుల పక్షాన రోడ్లపై ఉద్యమాలకు సిపిఐ సిద్ధంగా ఉంటుందని ఉద్యోగుల సంక్షేమం కూడా సిపిఐ పార్టీ బాధ్యత అని గుర్తు చేశారు.


# బిజినెస్

# ఒక్కరోజే రూ.700 తగ్గిన బంగారం.. వెండికీ హాల్ మార్కింగ్..!



దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం తులం బంగారం ధర రూ.700 తగ్గి రూ.79,000లకు పడిపోయింది. శుక్రవారం పది గ్రాముల బంగారం (24 క్యారట్లు) ధర రూ.79,700 వద్ద స్థిర పడింది. మరోవైపు, కిలో వెండి ధర రూ.300 వృద్ధితో రూ.90,700లకు చేరుకుంది. శుక్రవారం కిలో వెండి ధర రూ.90,400 వద్ద ముగిసింది. సోమవారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 తగ్గి రూ.78,600 పలికింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.79,300 వద్ద స్థిర పడింది.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.247క్షీణించి, రూ.77,070 పలికింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.479 పతనమై రూ.89,700 వద్ద ముగిసింది. ఇదిలా ఉండగా, కన్జూమర్ డిమాండ్లకు అనుగుణంగా వెండి, వెండి ఆభరణాల విక్రయంపై హాల్ మార్కింగ్ తప్పనిసరి చేసే విషయమై సంబంధిత వాటాదారులతో సంప్రదించి చర్య తీసుకోవాలని బ్యూరో ఆఫ్ స్టాండర్డ్ ఇండియా (బీఎస్ఐ)ని కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఆదేశించారు. మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ కామెక్స్‌లో ఔన్స్ బంగారం 0.18 శాతం పుంజుకుని 2,659.60 డాలర్లు పలికింది. ఔన్స్ బంగారం 30.87డాలర్లకు చేరుకుంది. హాలీడే సీజన్ నేపథ్యంలో గత 20 ఏండ్ల తర్వాత జనవరిలో బంగారం ఆభరణాలకు డిమాండ్ పెరిగిందని జ్యువెల్లరీ ఆభరణాల వ్యాపారులు చెప్పారు


## చౌక ధరకే ఐటెల్ ఏ80.. ఇవీ స్పెషిఫికేషన్స్..



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఐటెల్ తన ఐటెల్ ఏ80 ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. హెచ్‌డీఆర్ మద్దతుతో 50-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా కలిగి ఉంటుంది. 5,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. సింగిల్ చార్జింగ్ చేస్తే ఈ బ్యాటరీ మూడు రోజులు పని చేస్తుంది. బ్యాటరీ స్టేటస్, నోటిఫికేషన్లు, ఇతర అలర్ట్స్ సమాచారం సమగ్రంగా తెలుసుకునేందుకు డైనమిక్ బార్ ఫీచర్ ఉంటుంది. ఐటెల్ ఏ80 ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,999లకు లభిస్తుంది. ఆఫ్‌లైన్ స్టోర్ల ద్వారా కొనుగోలు చేయొచ్చు. కొనుగోలు చేసిన వంద రోజుల్లో ఫ్రీ స్క్రీన్ రీప్లేస్ మెంట్ గ్యారంటీ చూపుతుంది. ఐటెల్ ఏ80 ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 500 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ తోపాటు 6.7- అంగుళాల హెచ్‌డీ ం ఐపీఎస్ డిస్‌ప్లే ఉంటుంది. మూడు రంగులు - గ్లాసియర్ వైట్, స్టాండ్ స్టోన్ బ్లాక్, వేవ్ బ్లూ రంగుల్లో లభిస్తుందీ ఫోన్. ఒక్టాకోర్ యూనిసోక్ టీ603 చిప్ సెట్ ఉంటది. ఆండ్రాయిడ్ 14 గో ఎడిషన్ వర్షన్‌పై పని చేస్తుంది. మూడేండ్ల పాటు లాగ్ ఫ్రీ పెర్ఫార్మెన్స్ ఉంటుంది.ఐటెల్ ఏ80 ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ రేర్ కెమెరా సెన్సర్ విత్ హెచ్‌డీఆర్ సపోర్ట్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సె కెమెరా ఉంటుంది. రేర్ కెమెరా మాడ్యూల్ తోపాటు నోటిఫికేషన్ లైట్ ఉంటుంది.బ్యాటరీ స్టేటస్, ఇతర అలర్ట్స్ తెలుసుకోవడానికి డైనమిక్ బార్ ఉపకరిస్తుంది. ఐటెల్ ఏ80 ఫోన్ 10వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. సింగిల్ చార్జింగ్‌తో మూడు రోజుల పాటు బ్యాటరీ లైఫ్, 18 గంటల వీడియో ప్లే బ్యాక్, 31 గంటల కాల్ టైం కెపాసిటీ ఉంటుంది. సిగ్నల్ స్టెబిలిటీ మెరుగుదల, బ్యాటరీ లైఫ్ పొడిగింపునకు అల్ట్రా పవర్ సేవింగ్ మోడ్, స్మార్ట్ లింకం ఫీచర్లు ఉంటాయి. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ కూడా ఉంటుంది.

## ఒప్పో రెనో 13 5జీ సిరీస్ ఫోన్లు 9న ఆవిష్కరణ..!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఒప్పో తన ఒప్పో రెనో 13 5జీ సిరీస్ ఫోన్లను భారత్ మార్కెట్లో ఈ నెల తొమ్మిదో తేదీన ఆవిష్కరించనున్నది. ఒప్పో రెనో 13 5జీ ,తోపాటు ఒప్పో రెనో 13 , ఒప్పో రెనో 13 ప్రో ఫోన్లు కూడా ఆవిష్కరిస్తారు. ఈ ఫోన్లలో ఒప్పోస్ సిగ్నల్ బూస్ట్ ఎక్స్1 చిప్స్‌తోపాటు మీడియాటెక్ డైమెన్సిటీ 8350 ఎస్వోసీ ప్రాసెసర్‌లు ఉంటాయి. గత నవంబర్‌లో చైనాలో ఈ ఫోన్లను ఆవిష్కరించారు.
ఒప్పో రెనో 13 5జీ సిరీస్ ఫోన్ల ధరవరలు ఇలా
ఒప్పో రెనో 13 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.37,999, 8జీబీ ర్యామ్ విత్ 256జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.39,999 పలుకుతుందని భావిస్తున్నారు. ఇక ఒప్పో రెనో 13ప్రో



5జీ ఫోన్ విత్ 12 జీబీ ర్యామ్ అండ్ 128జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.49,999, 12జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ అండ్ 512జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.54,999 పలుకుతాయి.

# ఇంగ్లండ్ జట్టుతో టీమిండియా టీ20 సిరీస్


### శాంసన్, వన్డే జట్టు నుంచి తప్పుకునే అవకాశం




టీమిండియా ప్రస్తుతం ఇంగ్లండ్ జట్టులో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడేందుకు సిద్ధమవుతోంది. జనవరి 22 నుంచి ఈ సిరీస్ మొదలుకానుంది. ముందుగా టీ20 సిరీస్‌లో ఇరుజట్లు తలపడనున్నాయి. అయితే, టీ20 సిరీస్ ఆడనున్న శాంసన్, వన్డే జట్టు నుంచి తప్పుకునే అవకాశం ఉంది. ఇదే జరిగితే, ఛాంపియన్స్ ట్రోఫీ ఆడే అవకాశాలు కూడా తగ్గిపోయినట్లేనని తెలుస్తోంది. కానీ, సంజూ శాంసన్ అభిమానులకు ఖచ్చితంగా షాక్ ఉండనుంది. నిజానికి గతేడాది టీ20 ఇంటర్నేషనల్‌లో నిలకడగా రాణిస్తున్న శాంసన్‌కు వన్డే జట్టులో చోటు దక్కేలా కనిపించడం లేదు. ఇటీవలి నివేదికల ప్రకారం, ఇంగ్లండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు భారత జట్టులో శాంసన్ స్థానం ఫిక్స్ అయింది. అయితే, అతను వన్డే సిరీస్ నుంచి తప్పించే ఛాన్స్ ఉంది. ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో శాంసన్ ఆడకపోతే.. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడడం కష్టమే. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి రిషబ్ పంత్ సెలక్టర్ల మొదటి ఎంపికగా మారింది. వన్డే జట్టులో శాంసన్ ఎంపిక కాకపోవడానికి ప్రధాన కారణం అతను విజయ్ హజారే ట్రోఫీలో ఆడకపోవడం. నిజానికి, కేరళ తరపున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడిన తర్వాత, విజయ్ హజారే ట్రోఫీ కోసం శాంసన్ జట్టులో ఎంపిక కాలేదు. టోర్నీ ప్రారంభానికి ముందు వాయనాడ్‌లో జరిగిన మూడు రోజుల శిక్షణా శిబిరానికి శాంసన్ హాజరుకాలేదు. దీంతో అతడిని జట్టులోకి తీసుకోకూడదని బోర్డు నిర్ణయించింది. అయితే ఇలాంటి పరిస్థితి ఉన్నప్పటికీ బోర్డు అతని ప్రకటనను పూర్తిగా విస్మరించింది. ఏది ఏమైనా కేరళ జట్టు టోర్నీలో గ్రూప్ స్టేజ్ దాటి వెళ్లలేక పోవడంతో ఇప్పుడు ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు ఎలాంటి క్రికెట్ ఆడాలనే ఆశ కూడా శాంసన్ కు మిగలడం లేదు. టీ-20 సిరీస్‌లో శాంసన్ చాలా బాగా రాణిస్తే, బహుశా అతనికి అవకాశం ఉండవచ్చు. కానీ, ప్రస్తుత అప్‌డేట్‌ల ప్రకారం, శాంసన్స్ వన్డే క్రికెట్‌లో మరోసారి నిరాశ చెందాల్సి ఉంటుంది.

## అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో కమిన్స్, నాథన్ లియాన్

బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్ ప్రారంభానికి ముందు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అగ్రస్థానంలో నిలిచాడు. అయితే, ఇప్పుడు ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్, నాథన్ లియాన్ తొలి రెండు స్థానాలను ఆక్రమించారు. బ్రిస్బేన్‌లో 3వ టెస్టు మ్యాచ్‌లో రవిచంద్రన్ అశ్విన్ హఠాత్తుగా అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ రిటైర్మెంట్ తర్వాత ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక వికెట్లు తీసిన అశ్విన్ రికార్డును బద్దలు కొట్టడంలో ఆసీస్ బౌలర్లు విజయం సాధించారు. 2019 నుంచి 2024 వరకు జరిగిన ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సిరీస్‌లో మొత్తం 41 మ్యాచ్‌లు ఆడిన రవిచంద్రన్ అశ్విన్ 78 ఇన్నింగ్స్‌ల్లో బౌలింగ్ చేశాడు. ఈ సమయంలో అశ్విన్ 1479



ఓవర్లు వేసి మొత్తం 195 వికెట్లు పడగొట్టాడు. టీమిండియాతో జరుగుతున్న 5వ టెస్టు మ్యాచ్‌లో నాథన్ లియాన్ వికెట్ తీసి అశ్విన్ రికార్డును బద్దలు కొట్టాడు. 2019 నుంచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ సిరీస్‌లో 85 ఇన్నింగ్స్‌ల్లో 1932 ఓవర్లు బౌలింగ్ చేసిన నాథన్ లియాన్ ఇప్పటివరకు 196 వికెట్లు పడగొట్టాడు. నాథన్ లియాన్, అశ్విన్‌ల రికార్డులను బద్దలు కొట్టిన ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ వీరిద్దరిని అధిగమించడం విశేషం. సిడ్నీ టెస్టు మ్యాచ్‌లో 5 వికెట్లు పడగొట్టిన పాట్ కమిన్స్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ సిరీస్‌లో 200 వికెట్లు తీసిన ప్రపంచంలోనే మొదటి బౌలర్‌గా నిలిచాడు. ఈ ఘనత సాధించడానికి పాట్ కమిన్స్ 47 టెస్టు మ్యాచ్‌లు పట్టాడు. 2019 నుంచి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సిరీస్‌ను ఆడుతున్న కమిన్స్ మొత్తం 88 ఇన్నింగ్స్‌ల్లో బౌలింగ్ చేశాడు. ఈసారి 1535.5 ఓవర్లు బౌలింగ్ చేసి మొత్తం 200 వికెట్లు పడగొట్టాడు. దీని ద్వారా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో రెండు వందల వికెట్లు పూర్తి చేసుకున్న ప్రపంచంలోనే తొలి బౌలర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించాడు.

# స్పోర్ట్స్

## బ్యాటింగ్ వైఫల్యమే టీమిండియా ఓటమికి కారణం

### మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ



ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఓటమికి బ్యాటింగ్ వైఫల్యమే కారణమని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో పరుగులు చేయడం చాలా ముఖ్యమని, 170, 180 పరుగులు చేస్తే విజయాలు దక్కవన్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3-1తో గెలుచుకున్న విషయం తెలిసిందే. సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి టెస్ట్‌లో ఆసీస్ 6 వికెట్ల తేడాతో టీమిండియాను ఓడించింది. ఈ విజయంతో సిరీస్‌తో పాటు డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను దక్కించుకుంది. ఈ పరాజయం నేపథ్యంలో టీమిండియా ఆటగాళ్లపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే భారత ఘోర పరాజయంపై స్పందించిన గంగూలీ.. ఈ ఓటమికి ఏ ఒక్కరినో నిందించలేమన్నాడు. 'బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా సరిగ్గా బ్యాటింగ్ చేయలేదు. టెస్ట్ క్రికెట్‌లో విజయాలు సాధించాలంటే బ్యాటింగ్ బాగా చేయాలి. ఎక్కువ పరుగులు నమోదు చేయాలి. 170, 180 పరుగులు చేస్తే విజయాలు దక్కవు. టీమిండియా 350-400 పరుగులు చేయాలి. ఈ పరాజయానికి ఏ ఒక్కరినో నిందించలేం. బ్యాటర్లంతా సమష్టిగా విఫలమయ్యారు. అందరూ రన్స్ చేయాల్సిందే. విరాట్ కోహ్లీ గొప్ప ఆటగాడు. త్వరలోనే తన బలహీతను అధిగమించి ఫామ్ అందుకుంటాడు. చివరి టెస్ట్‌కు దూరంగా ఉండటం రోహిత్ శర్మ వ్యక్తిగత నిర్ణయం. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో రోహిత్ శర్మకు బాగా తెలుసు.'అని గంగూలీ పేర్కొన్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో 9 ఇన్నింగ్స్‌ల్లో ఓ సెంచరీ సాయంతో 190 పరుగులు చేయగా.. రోహిత్ ఐదు ఇన్నింగ్స్‌ల్లో 31 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే టీమిండియాలో స్టార్ సంస్కృతికి తెరదించాలని మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు.

మంగళవారం 7 ,జనవరి 2025

తరంగాలు

Tharangalu Daily News Paper




# ట్రోల్స్‌తో డిప్రెషన్స్‌లోకి వెళ్లిపోయా

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి. ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మీనాక్షి చౌదరి మరోవైపు జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి విడుదల చేసిన వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.



# పార్వతీదేవిగా కాజల్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంది. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు మోహన్ లాల్, శరత్ కుమార్ తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా స్టార్ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ శివుడి భార్య పార్వతి దేవిగా కనిపించబోతుంది. ”ముల్లోకాలు ఏలే తల్లి ! భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి ! శ్రీ కాళ హస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక !” అంటూ ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో పరమశివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తుండగా.. పార్వతి పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు వెల్లడించింది.




# మణిరత్నం సినిమాకు బాలకృష్ణ కూతురు నో

టాలీవుడ్ సీనియర్ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం డాకు మహరాజ్. ఈ సినిమాకు బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. అగ్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న ‘అన్‌స్టాపబుల్’ షోకి డాకు మహరాజ్ టీం నుంచి దర్శకుడు బాబీ నిర్మాత వంశీ, మ్యూజిక్ డైరెక్టర్ థమన్ వచ్చి సందడి చేశారు. అయితే ఈ షోలో థమన్ అడిగిన పలు ప్రశ్నలకు బాలయ్య సమాధానమిచ్చారు. ‘మీ ఇద్దరి అమ్మాయిల్లో ఎవరిని గారాబంగా పెంచారు?’ అని థమన్ బాలయ్యని అడుగగా.. బాలయ్యా సమాధానమిస్తూ.. నా ఇద్దరు కూతుళ్లు బ్రాహ్మణి, తేజస్వినిలను తాను గారాబంగా పెంచానని అయితే తాను బ్రాహ్మణికి ఎక్కువగా భయపడతానని తెలిపారు. అయితే బ్రాహ్మణికి మణిరత్నం నుంచి ఒక సినిమా ఆఫర్ కూడా వచ్చిందని ఆయన తెలిపాడు. అయితే మణిరత్నం ఇచ్చిన ఆఫర్‌ని బ్రాహ్మణి రిజెక్ట్ చేసిందని చెప్పుకోచ్చారు. తనకు సినిమాలంటే అసలు ఆసక్తి లేదని అందుకే నో చెప్పిందని తెలిపాడు. అయితే నా చిన్న కూతురు తేజస్విని అయిన హీరోయిన్‌గా రాణిస్తుందని అనుకున్నాను కానీ ఆమె కేవలం అద్దంలో చూసుకుంటూ నటించేదని చెప్పుకోచ్చాడు బాలయ్య. ఇక నా తర్వాత సినిమాలలో మెగాస్టార్ చిరంజీవి అంటే బ్రాహ్మణికి చాలా ఇష్టమని బాలయ్య చెప్పుకోచ్చాడు.

# హన్సిక పై గృహహింస కేసు..

## పెట్టింది ఎవరో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..

అందాల భామ హన్సిక ఊహించని చిక్కుల్లో పడింది, ఆమె పై గృహహింస కేసు నమోదైంది. హన్సిక సోదరుడు ప్రశాంత్ భార్య ముస్కాన్ పెట్టిన గృహ హింస కేసు చర్చనీయాంశంగా మారింది. హన్సికతో పాటు ఆమె ఫ్యామిలీ మొత్తం మీద కేసు పెట్టింది ముస్కాన్. హన్సిక సోదరుడు ప్రశాంత్, ముస్కాన్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఈ ఇద్దరు 2021లో పెళ్లి పీటలు ఎక్కారు. అయితే ఇప్పుడు ఈ ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఈ ఇద్దరు రెండుళ్లుగా విడిగా ఉంటున్నారు. డిసెంబర్ 18న ముంబైలోని అంబోలి పోలీస్ స్టేషన్‌లో గృహ హింస కేసు పెట్టింది. తన అత్తా మామలతో పాటు తన భర్త ప్రశాంత్ సోదరి అయిన హీరోయిన్ హన్సికలు తమ వైవాహిక జీవితంలో జోక్యం చేస్తుకోవడంతో గొడవలు మొదలయ్యాయని. హన్సిక ఫ్యామిలీ మొత్తం మీద కేసు నమోదు చేసింది ముస్కాన్. తనను తనను మానసికంగా, శారీరకంగా చాలా రోజులు హింసించారని తన ఫిర్యాదులో పేర్కొంది హన్సిక. ఇక దేశముదురు సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది హన్సిక మోత్వాని. ఆతర్వాత తెలుగులో పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేసి మెప్పించింది. ఇక ఇప్పుడు టీవీ షోకు జడ్జ్ గా వ్యవహరిస్తోంది. ఇటీవలే తమిళ్ లో లేడీ ఓరియేంటేడ్ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ సాధించలేకపోయింది హన్సిక.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com